ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 12.09.2025 | సంపుటి :12 సంచిక : 54 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయండి

రాష్ట్ర సర్కారు పూర్తి సహకారం అందిస్తుంది

శంషాబాద్ - అమరావతి మధ్య గ్రీన్ కారిడార్

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధంగా ఉన్నాం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- రైల్వే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష


పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ఎంపీ కడియం కావ్య, సీఎస్ కె. రామకృష్ణా రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాబివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో..

## దంచికొడుతున్న వాన

- అప్రమత్తంగా ఉండండి.. సమన్వయంతో ముందుకెళ్లండి
- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో మళ్లీ కుంభవృష్టి.. పలు ప్రాంతాలు జలమయం



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల మిగతా 2లో..



# దద్దరిల్లిన దండకారణ్యం

కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణతో సహా 10 మంది మావోయిస్టులు మృతి

## ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా..

## ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

**చర్ల (జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, వరంగల్ జిల్లా ఘన్‌పూర్‌కు చెందిన మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. మనోజ్‌పై గతంలో రూ.2 కోట్ల రివార్డు ఉంది. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. మరికొందరు కీలకనేతలు చనిపోయినట్టు భావిస్తున్నారు. ఎదురు కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది. గరియాబంద్ ఈ30, ఎస్‌టీఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారుమైన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు గురువారం మధ్యాహ్నం మావోయిస్టులు తారసపడ్డారు. బలగాలను చూడగానే మావోయిస్టులు కాల్పులకు దిగారు. వెంటనే అప్రమత్తమైన భద్రత బలగాలు మిగతా 2లో..

## నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు

- తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్
- ప్రతిపాదించిన జన్-జెడ్.. అన్ని వర్గాల నుంచి ఆమోదం
- పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు.. నేపాల్‌లో మళ్లీ ఉద్రిక్తతలు



**కాఠ్‌మాండూ(జనంసాక్షి):**రాజకీయ అస్థిరతలో కూరుకుపోయిన నేపాల్‌కు తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్ బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ఆయన పేరును జన్-జెడ్ ప్రతిపాదించగా.. అన్నివర్గాల నుంచి ఆమోదం లభించినట్లు సమాచారం. మరికాసేపట్లో ఈ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ ఎండీ కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినించాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సీజేగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా.. బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి, జెన్-జెడ్‌కు సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్‌లో చెలరేగిన హింస కాస్త సద్దుమణిగింది తీవ్ర హింసాత్మక ఘటనలు జరగడంతో మంగళవారమే ప్రధాని కేపీ శర్మ ఓలి సహా, పలువురు మిగతా 2లో..

## చైనా సరిహద్దుల్లో చిక్కుకున్న తెలంగాణ, ఏపీ వాసులు

మానస్ సరోవర్ యాత్రకు వెళ్లి ఇక్కట్లు 2లో..

## గ్రూప్-1పై డివిజన్ బెంచ్‌కు..




### అప్పీల్ చేయాలని టీజీపీఎస్సీ కీలక నిర్ణయం

**హైదరాబాద్(జనంసాక్షి):** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని, లేదంటే పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్‌లో అప్పీలు చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. ఇవాళ జరిగిన టీజీపీఎస్సీ ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం రీవాల్యూయేషన్ చేస్తే సాంకేతిక సమస్యలు రావొచ్చని టీజీపీఎస్సీ అభిప్రాయపడింది. మరోవైపు ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్‌లు జారీ చేయడంలో, కేంద్రాల కేటాయింపులో పారదర్శకత లేదని సింగిల్ జడ్జి బుధవారం ఇచ్చిన తీర్పులో తప్పుబట్టారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను, సమగ్రతను కొనసాగించలేదని, పక్షపాతంతో వ్యవహరించినట్లు కనిపిస్తోందని, కమిషన్ తన సొంత నియమ, నిబంధనలను సైతం ఉల్లంఘించిందని పేర్కొన్నారు. పరీక్షలు రాసిన వారి సంఖ్యపై పొంతన లేని సమాధానాలు చెబుతోందని, మూల్యాంకనం కోసం చేసిన ప్రొఫెసర్ల ఎంపికలోనూ పారదర్శకత పాటించలేదని, ఫలితంగా తెలుగు మాధ్యమ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

# సుప్రీంలో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం మిగతా 2లో..



## నేడు ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు

హాజరుకానున్న మోడీ తదితరులు 9లో..

## డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్ హత్య

మృతికి సంతాపంగా జాతీయ జెండాను అవనతం చేయాలని పిలుపునిచ్చిన ట్రంప్ 2లో..




## ఓట్ చోరీపై అణుబాంబు లాంటి ఆధారాలున్నాయి

### తర్వలో బయటపెడతా :కాంగ్రెస్ నేత రాహుల్

**లక్నో (జనంసాక్షి):**ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక హర్యానాలో ఎన్నికలు



దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిలోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని మిగతా 2లో..



## సోనియాగాంధీకి ఊరట

### ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేసిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ మిగతా 2లో..

## విచారణకు రండి

### గొర్రెల స్కామ్ కేసులో హాజరుకావాలని బాధితులకు ఈడీ నోటీసులు

### రూ.కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన దర్యాప్తు సంస్థ

**హైదరాబాద్(జనంసాక్షి):**గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా ఐదుగురు ఉగ్రవాదులు అరెస్ట్

భారత్‌లో దాడులకు కుట్రలు..

### పాక్ దౌత్యవేత్తకు ఎన్ఐఏ కోర్టు సమన్లు

**ఢిల్లీ(జనంసాక్షి):**దేశవ్యాప్తంగా ఐదుగురు ఉగ్రవాదులను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఢిల్లీ, మధ్యప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణలో టెర్రరిస్టులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణలోని బోధనలో ఒకరిని మిగతా 2లో..



జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12.09.2025

బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

# సుప్రీం ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వు

చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు



మంత్రులు రాజీనామా చేయడంతో ఆందోళనకారులు శాంతించారు. దేశంలో శాంతిభద్రతల బాధ్యతలను మంగళవారం రాత్రి నుంచే చేపట్టిన సైన్యం.. కర్ఫ్యూ విధించి కాఠ్‌మాండూ వీధుల్లో కవాతు నిర్వహించిన సంగతి తెలిసిందే.

**పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు..**

నేపాల్‌లో జెన్-జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ (%ూదీ%) పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు ఎస్ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'దయచేసి ఓపిక పట్టండి. దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఆ తర్వాత కొత్తగా ఎన్నికలు కూడా జరుగుతాయి' అని రాసుకొచ్చారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్-జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

# చైనా సరిహద్దుల్లో చిక్కుకున్న తెలంగాణ, ఏపీ వాసులు

మానస్ సరోవర్ యాత్రకు వెళ్లి ఇక్కట్లు



విశాఖపట్నం(జనంసాక్షి):మానస సరోవరం యాత్రకు వెళ్లి 21 మంది తెలుగు ప్రజలు చైనా సరిహద్దులో చిక్కుకున్నారు. మానస సరోవరం యాత్ర ముగించుకున్న తర్వాత నేపాల్ మీదుగా భారత్‌లోకి రావాల్సి ఉంది. అయితే, నేపాల్ అల్లర్ల దృష్ట్యా టూర్ ఆపరేట్ యాత్రికులను చైనా సరిహద్దులోనే నిలిపివేశారు. దీంతో సొంతూళ్లకు చేర్చాలని వేడుకుంటూ వీడియో సందేశం పంపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని కోరుతున్నారు. చైనా సరిహద్దులో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాత్రకు ఏపీ నుంచి 21 మంది వెళ్లగా వారిలో 8 మంది విశాఖ వాసులు కాగా, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌కు చెందిన 13 మంది ఉన్నట్టు- సమాచారం.

# పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయండి



గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్‌న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# దండి కొడుతున్న వాన

అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సుర క్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

**హైదరాబాద్‌లో మళ్లీ కుంభవృష్టి**

నగరంలో మరోసారి వర్షం దంచికొట్టింది. గురువారం నగరంలోని పలు చోట్ల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్ ప్యాట్నీ , తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. నగరంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో.. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వరద నీరు నిలవడంతో.. ఆటోనగర్, పెద్ద అంబర్ పేట్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వనస్థలిపురంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎల్బీనగర్, నాగోల్, బీఎన్ రెడ్డి నగర్, కొత్తపేట, చైతన్యపురి, పంజాగుట్ట, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కూడా కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్ హత్య

మృతికి సంతాపంగా జాతీయ జెండాను అవనతం చేయాలని పిలుపునిచ్చిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, కన్జర్వేటివ్ యాక్టివిస్ట్ చార్లీ కిర్క్ (31) హత్యకు గురయ్యారు. ఉటా వ్యాలీ యూనివర్సిటీలో జరుగుతున్న కార్యక్రమంలో మాట్లాడుతుండగా ఓ దుండగుడు తుపాకీతో కాల్పులకు దిగాడు. దీంతో తీవ్రగాయాలైన చార్లీ కిర్క్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయారు. అమెరికాలో మాస్ షూటింగ్స్‌పై వర్సిటీలో చర్చా కార్యక్రమానికి చార్లీ కిర్క్ హాజరయ్యారు. ఓ టెంట్‌లో అతడు కూర్చొని ఓ విద్యార్థి ప్రశ్నకు బదులిస్తున్న సమయంలో దుండగుడు కాల్పులు జరిపాడు. దీంతో వెంటనే పోలీసులు కిర్క్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు అధ్యక్షుడు ట్రంప్ ధ్రువీకరించారు. ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. నిందితుడు కిర్క్ మెడ భాగంలో కాల్చినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో వెంటనే కిర్క్ కుప్పకూలిపోయాడు. ఈఘటనతో అక్కడికి వచ్చిన వారు ఒక్కసారిగా భయాందోళనతో పరుగులు తీశారు. తన సన్నిహితుడు మృతి చెందడం పట్ల అధ్యక్షుడు ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చార్లీ కిర్క్ గొప్ప వ్యక్తి అని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించారు. కిర్క్ మృతికి సంతాపంగా జాతీయ జెండాను అవనతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికాలో యువత హృదయాన్ని చార్లీ కంటే బాగా అర్థం చేసుకున్నవారు ఎవరూ లేరని ట్రంప్ పేర్కొన్నారు. చార్లీ కిర్క్.. 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' యూత్ ఆర్గనైజేషన్ సీఈవో, సహ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. నిందితుడు తమ అదుపులోనే ఉన్నట్లు ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ పేర్కొన్నారు. ట్రంప్ సన్నిహితుడుగా పేరున్న కిర్క్ 18 ఏళ్లకే టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ ఆర్గనైజేషన్‌ను స్థాపించారు. ఉటా వ్యాలీ యూనివర్సిటీలో తన కార్యక్రమానికి ముందు అతను వ్యతిరేకత ఎదుర్కొన్నారు. కిర్క్ కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరుతూ 1000 మంది సంతకాలతో కూడిన ఓ ఫిర్యాదు యూనివర్సిటీకి అందింది. అయితే తాము భావ ప్రకటన స్వేచ్ఛకు, నిర్మాణాత్మక చర్చలకు మద్దతు ఇస్తామని, కార్యక్రమాన్ని రద్దు చేయలేమని సదరు యూనివర్సిటీ పేర్కొంది.

# విచారణకు రండి

ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశు సంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# ఆదిలాబాద్‌లో కుప్పకూలిన కలెక్టరేట్ భవనం పైఅంతస్తు

త్రుటిలో తప్పించుకున్న ఉద్యోగులు


ఆదిలాబాద్ (జనంసాక్షి):ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం పైఅంతస్తు గురువారం రాత్రి కుప్పకూలింది. స్లాబ్ నెమ్మదిగా కూలడంతో ఉద్యోగులు ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. స్లాబ్ కూలడం గమనించి బయటకు పరుగులు తీశారు. కలెక్టరేట్ సిబ్బంది అందరూ సురక్షితంగా బయటపడటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష ఉండటంతో అందరు ఉద్యోగులు అందుబాటులో ఉన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

# రష్యన్ ఆర్మీ ఆఫర్లు ప్రమాదకరం

ఆ దేశ రష్యా సైన్యంలో చేరొద్దు

ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారతీయులకు కేంద్రం అలర్ట్

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో కొందరు భారతీయులు రష్యా సైన్యంతరఫున పనిచేస్తున్నట్లు పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ అంశం కేంద్రం దృష్టికిరాగా.. ఈ నియామకాలపై గురువారం విదేశాంగశాఖ స్పందించింది. రష్యన్ ఆర్మీ ఆఫర్లు ప్రమాదకరమని హెచ్చరించింది. "రష్యా సైన్యంలో భారతీయ పౌరులను నియమించుకున్నట్లు ఉన్న నివేదికలు మా దృష్టికి వచ్చాయి. రష్యా సైన్యంతో పనిచేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించింది. ఇదంతా ప్రమాదకర వ్యవహారం కాబట్టి.. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే ఆఫర్లకు దూరంగా ఉండాలని, అందులో చేరొద్దని మరోసారి సూచిస్తున్నాం. అక్కడ పనిచేస్తున్న వారిని కూడా వెనక్కి పంపించాలని కోరుతూ రష్యా అధికారులతో చర్చలు



జరుపుతున్నాం. బాధిత కుటుంబాలనూ సంప్రదిస్తున్నాం" అని ప్రభుత్వ ప్రకటన ద్వారా విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అప్రమత్తం చేశారు. నిర్మాణపనుల సాకుతో తమను రష్యాకు రప్పించి యుద్ధంలో మోహరించారని ఉక్రెయిన్ (%ఖఎతీఖఅఅవ%)లోని దొనెట్స్క్ ప్రాంతంలోని ఇద్దరు భారతీయులు ఆరోపించారు. వారు స్టూడెంట్ లేక విజిటర్స్ వీసా మీద అక్కడికి వెళ్లారని సమాచారం. ఈ విషయం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ఈ వ్యవహారాన్ని దిల్లీ, మాస్కోలోని రష్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. గతంలోనూ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం.. అక్కడ ఉన్నవారిని స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంపై తీవ్రఒత్తిడి తీసుకువచ్చింది.

# దద్దరిల్లిన దండకారణ్యం

ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో పదిమంది మావోయిస్టులను బలగాలు హతమార్చాయి. మృతుల్లో మనోజ్‌తో పాటు ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండు కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద సంఖ్యలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. గరియాబంద్ ఈ30, స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్), కోబ్రా, రాష్ట్ర పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు ఐజీపీ తెలిపారు. అయితే భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎదురు కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో వరంగల్ ఘన్‌పూర్‌కు చెందిన మనోజ్ మృతి చెందినట్లు బలగాలు గుర్తించాయి. మనోజ్‌ను బాలన్న, రామచందర్, భాస్కర్ అనే పలు పేర్లతో పిలుస్తారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న మనోజ్‌పై రూ.2 కోట్ల వరకు రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మనోజ్ చురుకుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర కమిటీలో కీలక సభ్యుడైన మనోజ్ మృతి మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తాజా ఘటనతో, ఈ సంవత్సరం ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 241మంది నక్సలైట్లు ఎదురుకాల్పుల్లో చనిపోయారు. వారిలో 212మంది బస్తర్ డివిజన్ (7 జిల్లాలు)లో హతమయ్యారు. 27మంది గరియాబంద్, రాయ్‌పూర్ డివిజన్ పరిధిలో హతమయ్యారు. మరో ఇద్దరు దుర్గ్ డివిజన్‌లోని మొహ్లా-మాన్‌పూర్-అంబాగఢ్ చౌకి జిల్లాలో హతమయ్యారు. ఈ ఏడాది జనవరిలో, ఇదే గరియాబంద్ జిల్లాలోని మైన్‌పూర్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 16మంది నక్సలైట్లు హతమయ్యారు. గత సంవత్సరం, వేర్వేరు ఆపరేషన్లలో ఛత్తీస్‌గఢ్‌లో 219మంది నక్సలైట్లు భద్రతా దళాల చేతిలో హతమయ్యారు. మరోవైపు బీజాపూర్ జిల్లాలో పోలీసులు, భద్రతా దళాలు కలిసి నక్సల్స్‌పై భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ సంయుక్త ఆపరేషన్?లో మొత్తం 26మంది నక్సలైట్లను అరెస్ట్ చేశారు. వీరిలో ఆరుగురిపై మొత్తం రూ.13 లక్షల రివార్డ్ కూడా ఉంది. అయితే వీరు పోలీసులను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుడు పరికరాలను అమర్చాలని ప్రణాళికలు వేసినట్లు ఒప్పుకున్నారు. ఈ ఆపరేషన్‌ను 5 పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకేసారి నిర్వహించారు. నక్సల్స్ వద్ద నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఐఈడీ, కుక్కర్ బాంబులు, టిఫిన్ బాంబులు, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్లు, సేఫ్టీ ఫ్యూజ్, బ్యాటరీలు, విద్యుత్ తీగలు, మల్టీమీటర్లు వంటి ఉన్నాయి.

# దేశవ్యాప్తంగా ఐదుగురు ఉగ్రవాదులు అరెస్ట్

అరెస్ట్ చేశారు. పాక్ హ్యాండ్లర్లతో కలసి టెర్రరిస్టులు దాడులకు కుట్రలు పన్నుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయినవారిలో కెమికల్ బాంబుల తయారీ ఎక్స్‌పర్ట్ డానిష్ ఉన్నాడు. భారీ టెర్రర్ మాడ్యుల్‌ను ఢిల్లీ పోలీసులు గుట్టురట్టు చేశారు. దేశవ్యాప్తంగా దాడులకు పాల్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. గత రెండు రోజులుగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో టెర్రరిస్టులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. టెర్రరిస్టుల నుంచి భారీగా తుపాకీలు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ముంబైకి చెందిన అఫ్తాబ్, అబు సుఫియాన్‌లను ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేశారు. ఆషర్ డానిష్‌ను రాంచీలో, కమ్రాన్ ఖురేషిని మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్‌లో, హుజైఫ్ యెమెన్‌ను తెలంగాణలో అరెస్టు చేశారు. ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్‌లోని తమ హ్యాండ్లర్లతో సోషల్ మీడియా ద్వారా నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నారని అధికారులు వెల్లడించారు.

**పాక్ దౌత్యవేత్తకు ఎన్ఐఏ కోర్టు సమన్లు**

పాకిస్థాన్ దౌత్యవేత్త అమీర్ జుబేర్ సిద్దిఖీకి చెన్నైలోని ఎన్ఐఏ కోర్టు సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో భాగంగా అతడిని విచారణకు పిలిచింది. భారత్‌లోని అమెరికా, ఇజ్రాయెల్ కాన్సులేట్లపై దాడులకు కుట్రలు పన్నాడని ఆ సమన్లలో పేర్కొంది. కరాచీలోని అతడి చిరునామాను కూడా నోటీసుల్లో ప్రస్తావించింది. రికార్డుల ప్రకారం.. సిద్దిఖీ శ్రీలంకలోని పాకిస్థాన్ హైకమిషన్‌లో వీసా కౌన్సిలర్‌గా చివరిగా విధులు నిర్వర్తించాడు. 2018లో ఎన్ఐఏ అతడిని వాంటెడ్ జాబితాలో చేర్చింది. ఫొటోను విడుదల చేసింది. అతడి నిక్‌నేమ్ బాస్ అని ఉంటుంది. దక్షిణ భారత దేశంలో 26/11 తరహా దాడులకు కుట్ర పన్నాడని పేర్కొంటూ అదే ఏడాది ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2009 నుంచి 2016 మధ్య శ్రీలంకలో పని చేస్తున్నప్పుడు గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొనేవారితో సంబంధాలు నెరిపాడని ఎన్ఐఏ తన దర్యాప్తులో గుర్తించింది. విధ్వంసం సృష్టించేందుకు సిద్దిఖీ ఆదేశాల మేరకు భారత్‌కు వచ్చిన శ్రీలంక జాతీయుడు మహమ్మద్ సకీర్ హుస్సేన్ అప్పట్లో చెన్నైలో పోలీసులకు చిక్కాడు. ఆ కేసులో పాక్ దౌత్యవేత్తపై తొలి కేసు నమోదైంది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఆ కేసును అదే ఏడాది ఎన్ఐఏకు బదిలీ చేశారు. కాగా.. అక్టోబర్ 15న అతడు ఎన్ఐఏ కోర్టు ముందు హాజరుకావాల్సి ఉంది.

# సోనియాగాంధీకి ఊరట

**ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేసిన ఢిల్లీ కోర్టు**

దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు- సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల పక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌దారు వికాస్ త్రిపాఠి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్‌పై వాదన వినిపించారు. ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని పేర్కొన్నారు. 1980లో రేషన్ కార్డు లేదా పాస్‌పోర్ట్ నివాస పత్రంగా ఉండిఉంటుందని అన్నారు. ఆమె భారతీయ పౌరురాలైతే.. 1982లో ఆమె పేరును ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అప్పుడు ఎన్నికల సంఘం రెండు పేర్లను తొలగించిందని, ఒకటి విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సంజరుగాంధీది, మరొకటి సోనియాగాంధీదని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తప్పును గుర్తించిందని, ఓటర్ల జాబితా నుండి ఆమె పేరును తొలగించాలని ప్రయత్నించిందని నారంగ్ అన్నారు. 1980 సెప్టెంబర్ 4న న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో ఆమె చేర్చారని, అనంతరం 1982లో తొలగించారని అన్నారు. భారత పౌరసత్వం పొందిన తర్వాత 1983లో తిరిగి నమోదు చేయబడిందని అన్నారు. 1983లో సోనియాగాంధీ భారత పౌరసత్వం పొందారనే ఆరోపణపై దర్యాప్తు కోసం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిఎన్ఎస్ సెక్షన్ 175(4) కింద ఈపిటిషన్ దాఖలు చేయబడింది.

# ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలున్నాయి

అన్నారు. ఓట్ చోర్, గడ్డిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు-దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

# ఫిరాయింపు సంస్కృతికి పితామహుడు కేసీఆర్

- పరాయి పార్టీల్లో గెలిచినవారిని మంత్రులుగా ప్రమాణం చేయించింది ఎవరు?
- నాడు పార్టీలు మారిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించారా?
- కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్



**కామారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** ఆనాడు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, వివేకానంద గౌడ్ లచేత ముందు రాజీనామా చేయించు.. ఆ తర్వాత ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేస్తున్న పదిమంది ఎమ్మెల్యేల గురించి మాట్లాడాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. గురువారం సాయంత్రం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను, ఏ విధంగా అయితే పార్టీలో చేర్చుకున్నావో, అదేవిధంగా తమ ప్రభుత్వంలో మీ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు అభివృద్ధి సంక్షేమం కోసం చేరితే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. ముందుగా ఆ ముగ్గురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, వారిని ఐదేళ్ల వరకు పోటీ చేయనీయకుండా చేసి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన పదిమంది ఎమ్మెల్యేల గురించి మాట్లాడాలని ఆమె సవాల్ విసిరారు. కష్టమో నష్టమో వారు మా పార్టీలో చేరారు. వారి డీఎన్ఏ చేంజ్ పేరుతో కన్న తల్లిదండ్రులను బాధ పెడతావా అంటూ మండిపడ్డారు. మీ పార్టీలో చేరిన వారికి న్యాయం అన్న మీరు, మా పార్టీలో చేరితే అన్యాయం అవుతుందా కేటీఆర్ అంటూ నిలదీశారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు తమ ప్రభుత్వం చేపడితే, ఇది గిట్టని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా, పైడ్ ఆర్టిస్టులను పెడుతూ తప్పుడు ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. యూరియా కొరత పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. కావాలనే బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రోడ్లపై ధర్నా చేయిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని, కావాలనే యూరియాను సరఫరా చేయడం లేదని ఆరోపించారు. రైతులను పట్టించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ పార్టీ బతుకుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పబ్లిక్‌లో నుంచి వచ్చారని, ఫాంహౌస్‌లో నుంచి అమెరికా నుంచి వచ్చిన వారు కాదన్నారు. ఈనెల 15న కామారెడ్డిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బీసీ బిల్లు ఆమోదించాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అటవీ అమరవీరులకు ఎల్లప్పుడూ అండ

- అటవీ సంరక్షణలో ఫారెస్ట్ పోలీసులదే కీలక పాత్ర
- జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అటవీ అమరవీరులకు తెలంగాణ సర్కారు.. ఈ శాఖ మంత్రిగా నేను కూడా అండగా నిలుస్తామని, అటవీ సంరక్షణలో ఫారెస్ట్ పోలీసులదే కీలక పాత్ర అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని హైదరబాద్ బహదుర్ పురలోని నెహ్రూ జూ పార్కులో శుక్రవారం ఘనంగా జరిగింది. స్మారక చిహ్నం వద్ద మంత్రి కొండా సురేఖ, ఫారెస్టు అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీరమరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృధా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో వివిధ రకాల అటవీ కార్యకలాపాలకు, ఆయా ప్రాంతాల్లో పనులను ప్రోత్సహించడానికి ప్రతిభావంతులైన ఫ్రంట్‌లైన్ అధికారులకు ఏటా రూ. 10 వేలు నగదు పురస్కారం అందిస్తున్నామన్నారు. తెలంగాణ వనమహోత్సవం (2025) పథకంలో ఇప్పటి వరకు 14,355 నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ పంచాయతీలలో 12,707 నర్సరీలు, మున్సిపాలిటీలలో 600 నర్సరీలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడానికి, క్షీణించిన అడవులలో అటవీ పునరుద్ధరణ పనులను అన్నీ జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. పోలీసు విధి నిర్వహణలో చనిపోయిన కుటుంబాలకి ఎటువంటి బెనిఫిట్స్ ఉన్నాయో అటవీ అమరవీరులకి కూడా అందాలని సీఎస్ రామకృష్ణరావు, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణలకి మంత్రి సురేఖ తన ప్రసంగం ద్వారా సూచన చేశారు.



# పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలి

- పత్తి పంట కనీస మద్దతు ధర 8 వేల 110 రూపాయలు
- జిల్లాలో 13 లక్షల 33 వేల 811 క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి అంచనా
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి, పోలీసుశాఖ అధికారి, సి.సి.ఐ. ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను పత్తి పంట కనీస మద్దతు ధరకు క్వింటాల్కు 8 వేల 110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, గతంలో పోలిస్తే క్వింటాల్కు 589 రూపాయలు పెంచడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ నివేదిక ప్రకారం 2025-26లో జిల్లాలో 1 లక్షా 61 వేల 193 ఎకరాలలో పత్తి పంట సాగు చేయడం జరిగిందని, 13 లక్షల 33 వేల 811 క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి అంచనా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సి.సి.ఐ. ద్వారా 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రోజులో 20 వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి కొనుగోలు, బిల్లుల చెల్లింపులకు ఆధార్ కార్డు ఐరిస్, వేలిముద్రలతో అనుసంధానం జరిగి ఉండాలని, సి.సి.ఐ. ద్వారా పట్టాదారులు, కౌలుదారులు, నాన్-డియస్ రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, సి.సి.ఐ. శాఖల అధికారులు, రైతుల తరుపున ఒక ప్రతినిధితో లోకల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీ సభ్యులు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత పరిశీలన, రైతు సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పత్తి రవాణా సమయంలో వాహనాలను అడ్డుకునే అనధికారులు, దళారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని పి.డి. యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో వే-బ్రిడ్జ్ వద్ద బరువులో ఎలాంటి తేడాలు లేకుండా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్ని నిరోధక ఏర్పాట్లను పరిశీలించి నివేదిక అందించాలని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో రైతుల ఫిర్యాదులు, సందేహాల కొరకు వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో తేమ శాతం పరిశీలన రిజిస్టర్లు నిర్వహించాలని, మార్కెటింగ్ శాఖకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అదనపు సిబ్బందిని అందించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు.

# గ్రూప్-1పరీక్షను రద్దుచేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి

- జీవో నెం 29 రద్దు చేసి, జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి
- ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ వద్ద నిరుద్యోగ విద్యార్థుల నిరసన



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రూప్-1 పరీక్షను నిర్వహించడంలో విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని హెచ్చరించారు. గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్వీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువకులతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ వద్ద కలిసి శాంతియుత నిరసనకు దిగారు. దీంతో వారిని అరెస్టు చేసిన పోలీసులు అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదని, .. గ్రూప్ -1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జీవో నంబర్ 29ని వెంటనే రద్దు చేసి, జీవో నంబర్ 55ను అమలు చేయాలన్నారు. గ్రూప్-1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని, గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్వీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు చటారి దశరథ్, జంగయ్య, నాగారం ప్రశాంత్, బొల్లు నాగరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, రాకేష్, సాయి గౌడ్, సంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి కూలిన కలెక్టరేట్ పైకప్పు

తప్పిన పెను ప్రమాదం

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** గురువారం జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి జిల్లా కేంద్రంలో అతి పురాతనమైన కలెక్టరేట్ భవనంలో ఓ గది పై కప్పు పూర్తిగా కూలిపోయింది. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు భవనం పూర్తిగా తడిసి పోయి ప్రమాదకరంగా మారింది.గురువారం ఉన్నట్టుండి ఒక్కసారిగా సాయంత్రం భారీ వర్షం కురియడంతో భవనంలో ఓ గది పై కప్పు కూలి పూర్తిగా నేల మట్టమైంది. ఆసమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భవనం నిజాం కాలం నాటిది కావడంతో పూర్తిగా శిధిలావస్థ దశకు చేరింది.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలి
- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** బొగ్గు గని విశ్రాంత పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని కోల్ ఇండియా అల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం ముందు ఈ నెల 15 న జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్డులో గల సీనియర్ సిటిజెన్స్ డే కేర్ సెంటర్ లో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రత్యేక సమవేశాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువుభత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంచాలని , కనీస పెన్షన్ 15 వేలుగా చెల్లించాలని కోరారు. అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పించాలి. ఏరియా హాస్పిటల్ లలో ఉచితంగానే బొగ్గు ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలి, బీపీ , షుగర్ మాత్రలు అందుబాటులో .ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్హులు అయినా విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, వైట్ రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇళ్లు లేదా 200 గజాల కాలి స్థలం ఇవ్వాలి. 60 సంవత్సరాలు పై బడిన బొగ్గు పెన్షన్ దారులకు , వయో వృద్ధులకు రైల్వే ట్రైన్ లలో , ఆర్టీసీ బసుల్లో గతం లో మాదిరిగానే రాయితీలు కల్పించాలి. తెలంగాణ ముద్దు బిడ్డ సికింద్రాబాద్ ఎంపీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గౌరవ కిషన్ రెడ్డి విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తీర్మానం చేసినారు. ఈ నెల 15 న కోల్ ఇండియా సింగరేణి ఏరియా లలో విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించడమైనది. సింగరేణి లో మారుపేర్లు సరి చేయాలని తీర్మానించినారు. ఈ సందర్భంగా విశ్రాంత బొగ్గు ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అని కరువు భత్యం తో కూడిన కోల్ మైన్స్ పెన్షన్ 50 శాతం పెంచాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదారి నర్సయ్య, సలహాదారులు మహేందర్ రాజు, పి పోశయ్య, సింగరేణి అల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ గోదావరిఖని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పట్నం సత్తయ్య, రంగిశెట్టి వెంకన్న, మొహమ్మద్ రఫీ, మందమర్రి అధ్యక్షులు ఆర్ కొమరయ్య, ఉపాధ్యక్షులు రామ్ రావేందర్ భవాని, నాయకులు రమేష్, ఎల్లబోని గంగయ్య గద్దెరగాడి, మేకల రామయ్య శ్రీరాంపూర్, రాజన్న గౌడ్, విఘ్నేష్, కుసుమ అంజన్న,

# రజాకర్ సినిమాలో ఉన్నది ఉన్నట్లు చూపారు

- సినిమాను వీక్షించిన బిజెపి అధ్యక్షుడు



**హైదరాబాద్,సెప్టెంబర్11 (జనంసాక్షి) :** హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం ఎలా లభించిందో, గ్రామీణ ప్రాంతాల్లో నిజాం పాలనలో జరిగిన అత్యాచారాలు, అరాచకాలను తెలియజేసేలా, ఆర్యసమాజ్ వంటి సంస్థలు రజాకర్లకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని రజాకర్ సినిమాలో స్పష్టంగా చూపించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రావు అన్నారు. రజాకర్ చిత్ర నిర్మాత గూడూరు నారాయణ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో 'రజాకర్' సినిమా వీక్షించిన అనంతరం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రాన్ని కమర్షియల్ ఎలమెంట్స్ లేకుండా, నిజాం పాలనలో రజాకార్ల ప్రజలపై చేసిన దాడులు, అరాచకాల గురించి వాస్తవంగా చూపిస్తూ చరిత్రను కళ్ల ముందు ఉంచారని అభినందించారు. బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, పరకాల, నిర్మల్ వెయ్యి ఉరుల చెట్టు-, జోడేఘాట్ వంటి చారిత్రక ప్రదేశాలు, ఆ ప్రాంతాల్లో జరిగిన పోరాటాలను వివరంగా చూపించారు. భావితరాలకు చరిత్రను తెలియజేయడం ముఖ్య లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం 'రజాకర్' సినిమాకు అవార్డు ప్రకటించిందని గుర్తు చేశారు. గూడూరు నారాయణరెడ్డి చారిత్రాత్మకంగా మంచి సినిమా తీశారని, అన్ని జిల్లాల్లో బీజేపీ కార్యకర్తల ద్వారా ప్రజలకు ఈ సినిమా చూపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# చిత్ర హింసలకు గురి చేస్తున్నాడని వివాహిత నిరసన

**భూపాలపల్లి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** అక్రమ సంబంధం పెట్టుకుని చిత్ర హింసలకు గురి చేస్తున్నాడని ఓ వివాహిత గురువారం భూపాలపల్లి పట్టణలోని శుభష్ కాలనిలో భర్త ఇంటిముందు కూతురుతో కలిసి బైటాయించింది. ఈ సందర్భంగా బాధిత మహిళ అల్లి రమ్య మాట్లాడుతూ 2017 లో అల్లి సంతోష్ తో నాకు వివాహం జరిగింది. మాకు 8 సంవత్సరాల కూతురు ఉంది. పాప పుట్టినప్పటి నుండి తన భర్త నన్ను తీవ్రంగా చిత్రం గురి చేస్తున్నాడని ఆరోపించింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని నన్ను, నా కూతుర్ని చూసి ఓర్వడంలేదన్నారు. గతంలో ఈ విషయమై పంచాయతీ జరిగిందని అప్పుడు మంచిగా చూసుకుంటాను తీసుకోవచ్చి మళ్లీ చిత్ర హింసలకు గురిచేయడం మొదలు పెట్టాడని ఆరోపించింది. ఆత్మ రక్షణ కోసం తన తల్లిగారి వద్ద వుంటున్నానని తెలిపింది. తన కూతురుకు తీవ్ర జ్వరం వచ్చింది కూతురిని తీసుకుని గురువారం నా భర్త ఇంటికి వస్తే భర్త, అత్త మామ తాళం వేసి పోలీస్ స్టేషన్ వెళ్లారని, నాకు వీడాకులు ఇచ్చి నా కూతురికి నాకు అన్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, నేను విడాకులు ఇచ్చే పరిస్థితి లేదని, నా భర్త నాతో ఉండేలా నాకు న్యాయం చేయాలని కోరింది. వివహితకు మద్దతుగా పలువురు మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు దరఖాస్తుదారులు సహకరించాలి

- టిపిఓ యశ్వంత్ కుమార్

**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ స్కీం కింద మొత్తం 1886 మంది దరఖాస్తు చేసుకున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్ కుమార్ తెలిపారు. ఎల్ . ఆర్ .ఎస్ ప్రెసిడెంట్ పత్రాల ప్రక్రియ పూర్తి కావడానికి దరఖాస్తు దారులు సహకరించాలని టిపిఓ యశ్వంత్ కుమార్ కోరారు. ఇందులో 290 మంది యజమానులు ప్రభుత్వానికి ఎల్ఆర్ఎస్ కోసం రుసుము చెల్లించినట్లు తెలిపారు. స్థల పరిశీలన చేసి 208 మందికి ఎల్ఆర్ఎస్ ధ్రువ పత్రాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మిగతా 82 మంది కూడా స్థల పరిశీలన చేయించుకొని ఇద్దరు పత్రాలు (ప్రొసీడింగ్ సర్టిఫికెట్స్) పొందాలని ఆయన కోరారు.

# ప్రజా ప్రభుత్వాల పతనం వైపు

# ప్రజా ఉద్యమాలు



**ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఒక ఆసక్తికరమైన, అదే సమయంలో ఆందోళనకరమైన ధోరణి సర్వత్రా కనిపిస్తోంది. సామాన్య ప్రజలు, ముఖ్యంగా యువత తమ దేశాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు, కొన్ని సందర్భాల్లో హింసాత్మక చర్యలకు దిగుతున్నారు. ఇవి కేవలం స్థానిక సమస్యలపై ప్రతిస్పందనలు మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక అసంతృప్తి, ఆర్థిక అసమానతలు, రాజకీయ దమనం వంటి లోతైన కారణాల నుండి పుట్టుకొస్తున్నాయి. బంగ్లాదేశ్, కెన్యా, శ్రీలంక, నేపాల్ వంటి దేశాల్లో ఈ ఉద్యమాలు ప్రభుత్వాలను గద్దె దించడం వరకు వెళ్లాయి. అలాగే ఇతర దేశాల్లో కూడా క్రమంగా ఓ అంటువ్యాధిలా ఇలాంటి ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ సంఘటనలు ప్రజాస్వామ్యానికి ఒక సవాలుగా మారుతున్నాయా ? లేదా అవసరమైన మార్పులకు ఇదో మార్గమా?**

**బంగ్లాదేశ్‌లో ...** 2024లో జరిగిన విద్యార్థి ఉద్యమం ఒక క్లాసిక్ ఉదాహరణ. ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం కోటాను పునరుద్ధరించడం వంటి నిర్ణయాలపై ప్రారంభమైన నిరసనలు, త్వరలోనే ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, రాజకీయ అణచివేత, పోలీసులు , సైన్యం కాల్పులు వంటి విస్తృత దమన చర్యలు ఈ సమస్యలకు కారణంగా కనిపిస్తున్నాయి. షేఖ్ హసీనా నాయకత్వంలోని ప్రభుత్వం ఈ నిరసనలను కఠినంగా పోలీసులు, సైన్యం ద్వారా అణచివేయడానికి ప్రయత్నించింది. ఫలితంగా వందల మంది మరణించారు. కానీ యువత, సామాన్యులు సోషల్ మీడియాను ఉపయోగించి ఉద్యమాన్ని మరింత ఉధృతంగా విస్తరించారు. చివరికి హసీనా రాజీనామా చేసి దేశం విడిచి ప్రాణ భయంతో, సైనిక సహకారంతో ఇండియాకు పారిపోవాల్సి వచ్చింది. దీనికి ఉన్న ప్రధాన కారణాలు స్పష్టం. దీర్ఘకాలిక అవినీతి, యువతలో నిరాశ, ప్రభుత్వం ప్రజల అవసరాలను పట్టించుకోకపోవడం. పర్యవసానంగా, కొత్త అత్యవసర తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. కానీ, హింసాత్మక సంఘటనలు, మతపరమైన ఉద్రిక్తతలు పెరిగాయి. ఆర్థిక స్థిరత్వం గణనీయంగా దెబ్బతింది.

**కెన్యాలో** కూడా 2024లో జెన్-జెడ్ యువత నేతృత్వంలోని నిరసనలు ఫైనాన్స్ బిల్‌పై ప్రారంభమై, ప్రెసిడెంట్ విలియం రుటో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. పన్నుల పెంపు, అవినీతి, నిరుద్యోగం వంటి సమస్యలు యువతను రోడ్లపైకి తీసుకొచ్చాయి. పోలీసుల దమనం ఉన్నప్పటికీ, సోషల్ మీడియా మొబిలైజేషన్ ఉద్యమాన్ని బలోపేతం చేసింది, చివరికి బిల్ ఉపసంహరించబడింది. ఇక్కడ విమర్శనాత్మకంగా పరిశీలించి చూస్తే, ఈ ఉద్యమాలు ప్రజాస్వామ్యాన్ని బలపరచినప్పటికీ, హింసాత్మక చర్యలు మానవ హక్కుల ఉల్లంఘనలకు దారితీశాయి. ప్రభుత్వం రాజీనామా డిమాం డ్ చేస్తున్నప్పటికీ స్థిరత్వం కోల్పోయింది. పర్యవసానంగా మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఒకవైపు పాలసీ మార్పులు, మరోవైపు ఆర్థిక నష్టాలు, మరణాలు సంభవించాయి.

**శ్రీలంకలో..** 2022లో జరిగిన ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రజలు ప్రభుత్వ భవనాలపై దాడి చేసి, ప్రెసిడెంట్ "గోటబాయ రాజపక్షేను" దేశం నుండి పారిపోయేలా చేశారు. ఇక్కడ కారణాలను చూస్తే ఆర్థిక మిస్‌మేనేజ్‌మెంట్, ఇంధన-ఆహార కొరతలు, అవినీతి ప్రధాన ఆరోపణలు. ఇక ఓపిక నశించిన యువత నేతృత్వంలో ఈ ఉద్యమం సోషల్ మీడియా ద్వారా విస్తరించింది. కానీ, పర్యవసానంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత దెబ్బతింది. కొత్త ప్రభుత్వం ఏర్పడినా స్థిరత్వం సాధించడం కష్టమైంది. విమర్శనాత్మకంగా పరిశీలించి చూస్తే, ఇలాంటి హింసాత్మక చర్యలు తాత్కాలిక విజయాలు తెచ్చినప్పటికీ, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయి.

**నేపాల్‌లో** కూడా ఇటీవలి నిరసనలు అవినీతి, నిరుద్యోగం ,ఆర్థిక అసమానతల సమస్యలపై దృష్టి సారించాయి. యువత సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌ల పై ప్రభుత్వ నియంత్రణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా విజృంభించారు. ఫలితంగా మరణాలు, అనేక మంది ఉద్యమకారులకు గాయాలు అయ్యాయి. ఇక్కడ కూడా కారణాలు సమానమే సంవత్సరాల తరబడి అవినీతి, ఆర్థిక రక్షణ లేకపోవటం, ప్రభుత్వ అత్యాచారాలు. పర్యవసానంగా, నాయకులు రాజీనామా చేయాల్సి వచ్చింది, కానీ దేశంలో అస్థిరత పెరిగింది. అధికారం, ప్రతిపక్ష నాయకులపై కూడా విచక్షణ లేకుండా భౌతిక దాడులు జరిగాయి.నేతల ఇళ్ళనూ, ఆఫీస్ లను దహనం చేశారు.ప్రభుత్వ కార్యాలయాలను, కోర్టులను సైతం విడిచి పెట్టలేదు. ఈ ఉద్యమాలకు సాధారణ కారణాలు అన్నిచోట్లా దాదాపు ఒకేలా కనిపిస్తున్నాయి. ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, అవినీతి, రాజకీయ నిరంకుశత్వం. గ్లోబలైజేషన్ ప్రభావం. సోషల్ మీడియా ఈ సమస్యలను వేగంగా అందరికీ వ్యాప్తి చేస్తున్నాయి, యువతలో నిరాశ వాదాన్ని కొందరు రెచ్చగొడుతున్నారు. వారిలో హింసా దృక్పథం పెరుగుతోంది.

**ప్రధానంగా ఉద్యమకారుల డిమాండ్‌లు:**

1. మూడు దశాబ్దాల అవినీతిని తవితీయాలి.
2. తాజాగా ఎన్నికలు జరపాలి.
3. ఉద్యమంలో మరణించిన వారిని అమరవీరులుగా ప్రకటించాలి.

పై డిమాండ్ల పత్రాన్ని ఉద్యమకార్లు విడుదల చేశారు. ఆ దెబ్బకు మూకుమ్మడిగా 3 పార్టీల ఎంపీలు రాజీనామాలు చేశారు. జైలు నుంచి 13 వేల మంది ఖైదీలు పరారీ అయ్యారు. సరిహద్దుల్లో భారత్ హై అలర్ట్ ప్రకటించింది.

విమర్శనాత్మకంగా పరిశీలించి చూస్తే, ప్రభుత్వాలు ఈ సమస్యలను ముందుగా ఊహించి పరిష్కరించకపోవడం వల్ల, వారిలో అవినీతి హద్దులు లేకుండా పెరిగిపోవటంతో యువత సహనం కోల్పోయిన దేశంలో ఉద్యమాలు హింసాత్మకంగా మారుతున్నాయి. అయితే, ఈ ఉద్యమాలు ప్రజాస్వామ్యాన్ని బలపరచినప్పటికీ, కొన్ని సందర్భాల్లో విదేశీ శక్తులు (ఉదా. ఫ్రాన్స్ లాంటివి) రెచ్చగొట్టడం వంటి ఆరోపణలు ఉన్నాయి.

పర్యవసానాల విషయానికి వస్తే, ఒకవైపు సానుకూలంగా పాలసీ మార్పులు, కొత్త నాయకత్వం వస్తున్నాయి. కానీ మరోవైపు, హింస, ఆర్థిక నష్టాలు, సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయి. బంగ్లాదేశ్‌లో మతపరమైన దాడులు, కెన్యాలో పోలీసు దమనం వంటివి మానవ హక్కుల సమస్యలను పెంచాయి. దీర్ఘకాలంలో, ఈ ఉద్యమాలు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించవచ్చు, కానీ అస్థిరత ఆర్థిక పునరుద్ధరణను అడ్డుకుంటుంది. చరిత్రలో ట్యూనీషియా (2011), సుడాన్ (2019) వంటి ఉదాహరణలు ఇలాంటి ఉద్యమాలు విజయవంతమవుతాయని చూపిస్తాయి, కానీ స్థిరత్వం సాధించడం కీలకం.

**ఫ్రాన్స్ లోనూ నిరసనకారుల విధ్వంసం:**

పూటకో ప్రధానమంత్రిని మారుస్తూ ఫ్రాన్స్ పాలన వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్న అధ్యక్షుడు ఎమాన్యుయేల్ మాక్రోన్ పై జనాగ్రహం పెల్లుబికింది కొత్త ప్రధానిగా సెబిస్టియన్ లెకోర్ను పదవీ బాధ్యతలను చేపట్టిన తొలి రోజున బుధవారం యావత్ దేశం ఆందోళనలతో, హింసాయుత సంఘటనలతో అట్టుడికి పోయింది. 295 మంది ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు హోంమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్యారిస్ తో సహా దేశంలో అనేక చోట్ల రహదారులపై రాకపోకలను నిరసనకారులు అడ్డుకున్నారు. "బ్లాక్ ఎవిరిథింగ్ " (మొత్తం దిగ్బంధం) పేరిట నిరసన ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ముందుకు వస్తున్న ఆందోళనకారుల దాటికి 80,000 మంది పోలీసులు కూడా నిలవలేక పోయారు.వారు పోలీసులతో ఘర్షణలకు దిగారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు.లూకోర్ను...దిగిపో ,మాక్రోన్ విధ్వంసం అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఒక ప్రధానమంత్రి దిగిపోయారో లేదో, వెంటనే మరొక ప్రధానమంత్రి వచ్చారు. అని ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు విమర్శించారు. ఆందోళనకారులను అడ్డుకోవటానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. రెన్నెస్ నగరంలో ఒక బస్సుకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. అని హోం మంత్రి బ్రూనో రెట్టాయిలియో తెలిపారు.

ఈ ప్రజా ఉద్యమాలు ప్రభుత్వాలకు హెచ్చరిక. అవినీతి, అసమానతలను అరికట్టకపోతే, యువత ఉద్రిక్తతలు అనివార్యం. అయితే, హింసాత్మక మార్గాలు ఎల్లప్పుడూ సానుకూల ఫలితాలు తీసుకురాలేవు. సంబంధిత వర్గాలతో ప్రభుత్వం చర్చలను జరపాలి. పాలనా, ఆర్థిక సంస్కరణలు తీసుకు రావాలి. ప్రపంచంలో పరిస్థితులు మారుతున్నప్పుడు, ప్రభుత్వాలు ప్రజల గొంతుకను వినాలి, లేకపోతే చరిత్ర పునరావృతమవుతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

## ఉవాచ!

మీ ఆరోగ్యం మీ చేతిలో
మీ ఆరోగ్యం మీ నడకలో
మీ ఆరోగ్యం మీ పడకలో
మీ ఆరోగ్యం మీ నిద్రలో
మీ ఆరోగ్యం మీతిండి లో
మీ ఆరోగ్యం మీ ఉప్పులో
మీ ఆరోగ్యం మీ నూనె లో
మీ ఆరోగ్యం మీ నీటి లో
మీ ఆరోగ్యం మీ ధ్యానంలో
మీ ఆరోగ్యం మీ ఆసనాల్లో
మీ ఆరోగ్యం ఎండపొడ లో
మీ ఆరోగ్యం విటమిన్స్ లో
మీ ఆరోగ్యం ప్రోటీన్స్ లో
మీ ఆరోగ్యం పండ్ల లో
మీ ఆరోగ్యం ఆకుకూరల్లో
మీ ఆరోగ్యం కోడిగుడ్లలో
మీ ఆరోగ్యం తెల్లసొనలో
ఇప్పుడు పచ్చసొన లో
మీ ఆరోగ్యం మీ నవ్వులో
అ హ హ హ ఆహా హా హా
నవ్వండి నవ్వండి నవ్వండి
లోపలపడుస్తూనేఉంటారు
సమస్యలెక్కడికి పోతాయి!
ఎందరో మహానుభావులు
వారిచ్చిన 'ఉవాచ'లు
మనకు శిరోధార్యాలు!
నా'ఉవాచ'కూడా వినండి
మీ ఆరోగ్యం మీ 'బుద్ధి' లో!
బుద్దులు మంచివి కాకపోతే
మీ సుద్దులు మారిపోతాయి
మీ చేతలు మారిపోతాయి!
బుద్ధి అన్నిటికి మూలం!
దాన్ని సరిజేసు కోండి -మీకు
నూరేళ్లు ఆరోగ్యం ఖాయం!!
మన బుద్ధులనిండా కులాలు
మతాలు ఎక్కువతక్కువలు
ప్రక్కవాళ్ళమీద ఈర్ష్య లు
అరిషడ్వర్గాలతో నిండిపోతే
నువ్వెన్నిచేసినా ఏమీలేదు!
ప్రేమ కరుణ దయ సహకారం
సమభావం సౌభ్రాత్రంవీటితో
నీ హృదయం నిండి పోవాలి
రోగాన్ని రమ్మను చూద్దాం!
రాదు!మీరంటే దానికి భయం
ఒక 'మహాపురుష్ ' - స్త్రీ
బుద్ధి ప్రళయాంతకమన్నాడు
వాడి'బుద్ధి'పురుషాహంకారం
మరొకడిది కులాహంకారం
మత,ధన అహంకారాలు!!
ఇవన్నీ కుళ్లబెట్టుకుంటే
మీరు ఏం చేసినా ఆరోగ్యం
శ్రీమతేరామానుజాయన్నమః
మీ చేతిలో మాత్రం ఉందా?
ఏంజరిగినా 'దైవేచ్ఛ'కదూ!
(అన్యదా భావించకండి
హాస్యాన్ని ఎంజాయ్ చెయ్యండి)

-తమ్మినేని అక్కిరాజు
డల్లాస్ (అమెరికా )

# భారత రాజ్యాంగ రక్షణే

# వైట్ టీ షర్ట్ ఉద్యమం లక్ష్యం

SAMVIDHAN LEADERSHIP PROGRAM
THE WHITE T-SHIRT INITIATIVE

దేశ ప్రజలని కుల, మతాలుగా విడగొట్టి, తమ అధికారాన్ని కాపాడుకోవడానికి అల్లర్లు, అశాంతిని సృష్టించి పాలక పక్షాలు రాజ్యాంగ విలువలను అభాసుపాలు చేయటం మనం చూస్తూనే ఉన్నాం. భారత దేశ ప్రజలను ఏకం చేస్తూ, భారత రాజ్యాంగ విలువల రక్షణ ద్వారా మాత్రమే సురక్ష భారత్ నిర్మాణం సాధ్యం అని నమ్మిన నేత రాహుల్ గాంధీ. దేశ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ జాతిని ఏకం చేయటమే లక్ష్యంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టాడు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకం చేయాలనే లక్ష్యంతో 2022 సెప్టెంబరు 7న తమిళనాడు రాష్ట్రం లో ఉన్న కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేశాడు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ధరించిన వైట్ టీ షర్ట్ పై కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు అనేక రకాలుగా విమర్శలు చేసిన సందర్భంగలో, వాటిని పట్టించుకోకుండా మొక్కవోణీ దీక్షతో తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని దేశ ప్రజలకు భవిష్యత్ నేతగా ఒక నమ్మకాన్ని కలిగించాడు.

**భారత రాజ్యాంగ రక్షణే వైట్ టీ షర్ట్ లక్ష్యం.**

వైట్ టీ షర్ట్ ఉద్యమం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రజాస్వామిక పద్ధతిలో భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలుచేస్తూ దేశంలో ఉన్న ప్రతి పౌరునికి రాజ్యాంగ ఫలాలు చేరువయ్యే విధంగా కృషి చేస్తూ, ప్రతి పౌరునికి సామాజిక , ఆర్థిక భద్రత కల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణకై,లౌకిక రాజ్య స్థాపనకై ఈ దేశంలో ఉన్న కుల, మత, ప్రాంత, లింగం, బేధం, లేకుండా అందరికి రాజ్యాంగం స్ఫూర్తిని నింపుతూ యావత్ దేశాన్ని ఆలోచింప చేస్తున్న నేటి తరం యువనాయకుడు మన రాహుల్ గాంధీ.

**దేశంలో తెలంగాణనే మొదటి రాష్ట్రం**

తెలంగాణ రాష్ట్రం వచ్చిన పది ఏండ్లు తర్వాత మొదటి సారి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా పైలెట్ ప్రాజెక్టు కింద గత మే నెల 22 నుంచి 24 వరకు హైదరాబాద్ కేంద్రంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రాం, ది వైట్ టీ షర్ట్ ఇనిషియేటివ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకత్వానికి వైట్ టీ షర్ట్ లక్ష్యాన్ని వివరిస్తూ, ఈ యొక్క కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు, మరియు నాయకులు భవిష్యత్ కార్యాచరణ రూపొందించి,రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన యువజన నాయకత్వానికి దిశానిర్దేశం చేయటం జరిగింది.

**నూతన నాయకత్వం**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల పక్షాన నిలబడి ఒక నూతన ఉద్యమాన్ని తీసుకువచ్చారు. వైట్ టీ షర్ట్ అనే కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేలా తెలంగాణ యువజన కాంగ్రెస్ తో ప్రారంభించారు. రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది .వైట్ టీ షర్ట్ వస్త్రం ముక్క కాదు, ఇది కాంగ్రెస్ పార్టీ ఐదు మార్గదర్శక సూత్రాలు అయిన కరుణ,ఐక్యత,అహింస, సమానత్వం, అందరికీ పురోగతి మార్గదర్శకాలకు వైట్ టీ షర్ట్ చిహ్నంగా నిలుస్తుంది. దీని ద్వారా నూతన నాయకత్వం తో పాటు, నిరంతరం ప్రజలతో మమేకం అవ్వడమే కాక ప్రజల సమస్యలపై అవగాహనకు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అదేవిదంగా రాబోయే రోజులల్లో ఈ ఉద్యమం ద్వారా రాహుల్ గాంధీ గారు అనుకున్న లక్ష్యానికి చేరువ కావడం సులభం అవుతుంది.

**ప్రజలకు చేరువగా కార్యక్రమాలు**

వైట్ టీ షర్ట్ ఉద్యమం ద్వారా అనేక స్వచ్ఛంద, సేవ, కార్యక్రమాలు నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన నాయకులు చేస్తున్నారు. దాదాపు తెలంగాణ రాష్ట్రం మొత్తం అనేక స్వచ్ఛంద సంస్థ క్లబ్ లు ఏర్పాట్లు చేసి అనేక రంగాలల్లో యువజన నాయకులు కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప పరిణామం. అదేవిదంగా ఈ కార్యక్రమం లో న్యాయవాదులు, డాక్టర్లు, యువ నాయకులు, వివిధ రంగాలల్లో ప్రావీణ్యం కలిగిన నాయకులు వారి వారి రంగాలల్లో క్లబ్ లు ఏర్పాటు చేసి రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు ఉచితంగా సేవ చెయ్యడం తో పాటు, భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీలో రాజకీయ అవకాశం కల్పిస్తుంది అనే నమ్మకం వారిలో కల్పించడం మంచి పరిణామం. ఇదే విదంగా కొనసాగితే రాబోయే రోజులల్లో ఆయా వర్గాల ప్రజలు రాహుల్ గాంధీ పక్షాన నిలబడే అవకాశం ఎక్కువగా ఉంటుంది అనేది సత్యం.

**రాహుల్ గాంధీ స్ఫూర్తితో**

వైట్ టీ షర్ట్ ఉద్యమం అనేది రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్న సందర్భంగా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల, కష్ట సుఖాలు, జీవనవిధానం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు ఆయా సామాజిక వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలని,సామాన్య ప్రజల జీవన స్థితి గతులను తెలుసుకొని పేద ప్రజల సంక్షేమం కోసం వివిధ రాష్ట్రాల లో ప్రజల సమస్యలు తీరే విధముగా, ఎన్నికల మేనిఫెస్టోలను తయారు చేసి వారికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారు. అదేవిదంగా రాహుల్ గాంధీ గారు నిర్దేశించిన లక్ష్యం తో వైట్ టీ షర్ట్ ఉద్యమం అనేది నిరంతరం, ప్రతినిత్యం ప్రజల సంక్షేమం దృష్ట్యా రాహుల్ గాంధీ ఆలోచన, స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది. ఈ ఉద్యమానికి ఆకర్షితులై, విద్యావంతులు, వివి ధ రంగాల నిష్ణాతులు కలిసి పనిచేయడానికి ముందుకు రావడం అనేది వైట్ టీ షర్ట్ ఉద్యమం విజయవంతం అవుతుంది అనటానికి ఒక శుభ సంకేతం!



ఎర్ర కృష్ణ జాంభవ్
న్యాయవాది,యువజన కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం
సెల్ నెంబర్. 9640411238

# చైనా విద్యా వ్యవస్థ: సమగ్ర విశ్లేషణ



చైనా విద్యా వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్దది మరియు అత్యంత కఠినమైనది, దాని నిర్మాణం సాంస్కృతిక మరియు ఆర్థిక లక్ష్యాలతో ముడిపడి ఉంటుంది. రాష్ట్ర నిర్వహణలోని పబ్లిక్ విద్యా వ్యవస్థగా ఉండి, విద్యా మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్) పర్యవేక్షణలో ఉంటుంది. 2023లో దేశవ్యాప్త విద్యా బడ్జెట్ 6.46 ట్రిలియన్ యువాన్లు (సుమారు 900 బిలియన్ డాలర్లు), 2024లో కూడా ఇలాంటి పెట్టుబడులు కొనసాగుతున్నాయి. 1986లో అమలైన కంపల్సరీ ఎడ్యుకేషన్ లా ప్రకారం, 6 నుంచి 15 సంవత్సరాల వయసు వరకు 9 సంవత్సరాల తప్పనిసరి విద్య (6 సంవత్సరాల ప్రాథమిక, 3 సంవత్సరాల జూనియర్ సెకండరీ) అందరికీ ఉచితం. 2023 నాటికి, దేశంలో 293 మిలియన్ల విద్యార్థులు, 18.8 మిలియన్ల టీచర్లు, 5.18 లక్షలకు పైగా పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక స్థాయిలో నెట్ ఎన్‌రోల్‌మెంట్ 98.9 శాతం, జూనియర్ హైస్కూల్ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ 94.1 శాతం సాధించబడింది. విద్యా వ్యవస్థ నాలుగు ప్రధాన దశలుగా విభజించబడింది. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (3-6 సంవత్సరాలు) తప్పనిసరి కాదు కానీ, తల్లిదండ్రులు పిల్లలను ప్రాథమిక విద్యకు సిద్ధం చేయడానికి ఎక్కువగా ఎంచుకుంటారు, 2023లో దాదాపు 50 మిలియన్ల మంది పిల్లలు ప్రీస్కూల్‌లో చేరారు. ప్రాథమిక విద్య (6-12 సంవత్సరాలు) 6 సంవత్సరాల పాటు, 6 ఏళ్ల వయసు నుంచి ప్రారంభమవుతుంది, 2020లో 107.5 మిలియన్ల మంది విద్యార్థులు చేరారు, ఇది ఉచితం మరియు ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాలల్లో జరుగుతుంది, కొన్ని ప్రైవేట్ ఆప్షన్లు కూడా ఉన్నాయి. సెకండరీ ఎడ్యుకేషన్‌లో జూనియర్ సెకండరీ (7-9 సంవత్సరాలు) తప్పనిసరి, 3 సంవత్సరాలు, 2020లో 58.11 మిలియన్ల మంది విద్యార్థులు, 88.6 శాతం ఎన్‌రోల్‌మెంట్ రేటు, రీజనల్ స్టాండర్డైజ్డ్ పరీక్షలు ఉంటాయి. సీనియర్ సెకండరీ (10-12 సంవత్సరాలు) తప్పనిసరి కాదు, విద్యార్థులు అకాడెమిక్ లేదా వొకేషనల్ ట్రాక్‌లను ఎంచుకుంటారు, 2023లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ 91.6 శాతం, 2020లో 10.49 మిలియన్ల మంది చేరారు, గావోకావ్ (నేషనల్ కాలేజ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) కోసం సిద్ధం చేస్తారు. ఉన్నత విద్య (యూనివర్సిటీ)లో 2025లో 13.35 మిలియన్ల మంది గావోకావ్‌లో పాల్గొన్నారు (2024లో 13.42 మిలియన్ల నుంచి తగ్గింది), యూనివర్సిటీలు, కాలేజీలు అడ్మిషన్‌లు గావోకావ్ స్కోర్‌ల ఆధారంగా ఉంటాయి, 2023లో టెర్షరీ ఎడ్యుకేషన్ ఎన్‌రోల్‌మెంట్ 60 శాతం, 2021లో 3,012 యూనివర్సిటీలు ఉన్నాయి, 2020లో 52.2 మిలియన్ల మంది ఉన్నత విద్యలో చేరారు, 19 శాతం పోస్ట్-సెకండరీ డిప్లొమా సాధించారు (25-64 ఏళ్ల వారిలో). బోధనా విషయాల్లో ప్రాథమిక విద్యలో చైనీస్, గణితం, నీతి విద్య (మోరల్ ఎడ్యుకేషన్), ఆంగ్లం (3వ తరగతి నుంచి), సైన్స్, సామాజిక శాస్త్రాలు, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆర్ట్స్, మ్యూజిక్, గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని సబ్జెక్టులు పరిమితంగా ఉండవచ్చు. జూనియర్ సెకండరీలో చైనీస్, గణితం, ఆంగ్లం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జియోగ్రఫీ, చరిత్ర, పొలిటికల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, సమగ్రమైన కరికులమ్‌తో విద్యార్థులను రీజనల్ పరీక్షలకు సిద్ధం చేస్తుంది. సీనియర్ సెకండరీలో చైనీస్, గణితం, ఆంగ్లం, లిబరల్ స్టడీస్ (హ్యూమానిటీస్ లేదా సైన్స్ ట్రాక్‌లలో), విద్యార్థులు 9 సబ్జెక్టులలో ఫైనల్ ఎగ్జామ్‌లు రాస్తారు, క్రెడిట్ సిస్టమ్ కూడా ఉంటుంది. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు వివిధ రంగాలలో డిగ్రీలు అందిస్తాయి %-% ఇంజనీరింగ్, మెడిసిన్, హ్యూమానిటీస్, సైన్సెస్, బిజినెస్, "స్ట్రాంగ్ బేస్ ప్లాన్" వంటి ప్రోగ్రామ్‌లు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ వంటి సబ్జెక్టులపై దృష్టి పెడతాయి, దేశం యొక్క వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా, డబుల్ ఫస్ట్ క్లాస్ ఇనిషియేటివ్ కింద 147 నేషనల్ కీ యూనివర్సిటీలు పరిశోధనా సామర్థ్యాన్ని బలోపేతం చేశాయి. పరీక్షా విధానాల్లో చైనా విద్యా వ్యవస్థలో పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయి, ముఖ్యంగా గావోకావ్, ఇది యూనివర్సిటీ అడ్మిషన్‌లను నిర్ణయిస్తుంది, ప్రాథమిక స్థాయిలో స్థానిక పరీక్షలు, సాధారణంగా రాత పరీక్షలు, గ్రేడ్ ఆధారంగా పురోగతి ఉంటుంది. జూనియర్ సెకండరీ స్థాయిలో రీజనల్ స్టాండర్డైజ్డ్ ఎగ్జామ్స్ (జాంగ్‌కావ్), ఇవి సీనియర్ సెకండరీలో అకాడెమిక్ లేదా వొకేషనల్ ట్రాక్‌లను నిర్ణయిస్తాయి. సీనియర్ సెకండరీ స్థాయిలో జూన్‌లో జరిగే జాతీయ పరీక్ష, చైనీస్, గణితం, ఆంగ్లం, అలాగే ఎంచుకున్న సైన్స్/హ్యూమానిటీస్ సబ్జెక్టులను కవర్ చేస్తుంది, 2025లో 13.35 మిలియన్ల మంది ఈ పరీక్ష రాశారు, ఇది అత్యంత పోటీతత్వం గల పరీక్ష, స్కోర్‌ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలలో సీట్లు లభిస్తాయి. యూనివర్సిటీ స్థాయిలో సెమెస్టర్ ఎగ్జామ్స్, థీసిస్, ప్రాజెక్ట్-బేస్డ్ అసెస్‌మెంట్‌లు, గ్రాడ్యుయేట్ స్థాయిలో రీసెర్చ్ పేపర్స్ ప్రచురణ సంస్థలకు పంపించాల్సి ఉంటుంది, డిస్సర్టేషన్‌లు కూడా సమర్పించడం ముఖ్యం. పరిశోధన (రీసెర్చ్)లో చైనా ఆర్,డీలో 1999 నుంచి సంవత్సరానికి 20 శాతం వృద్ధి చెందుతోంది, 2011 నాటికి 100 బిలియన్ డాలర్లు దాటింది, 2017లో సైంటిఫిక్ పబ్లికేషన్‌లలో అమెరికాను మించింది, 2023లో ARWU, US న్యూస్ ర్యాంకింగ్‌లలో టాప్, 3,400 రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్స్, 150 జాతీయ కీ ప్రోగ్రామ్‌లు, 500 కీ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి, ప్రాజెక్ట్ 211 మరియు 985 కింద 100 యూనివర్సిటీలు పరిశోధనా సామర్థ్యాన్ని బలోపేతం చేశాయి, చైనా ఎడ్యుకేషన్ మోడర్నైజేషన్ 2035 ప్లాన్ క్వాలిటీ-ఆధారిత విద్య మరియు రీసెర్చ్‌పై దృష్టి పెడుతోంది, ముఖ్యంగా గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ వంటి రంగాలలో, టాప్ యూనివర్సిటీలు (పీకింగ్, ట్సింగ్‌హువా, ఫుడాన్) గ్లోబల్ రీసెర్చ్ హబ్‌లుగా ఉన్నాయి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్‌లో ముందున్నాయి. టీచర్స్ నుంచి ప్రొఫెసర్ల వేతనాలు స్థానం, అనుభవం, సంస్థ రకం ఆధారంగా మారుతాయి, ప్రాథమిక టీచర్లు నెలకు 4,000-8,000 యువాన్లు (560-1,120 డాలర్లు), గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ, నగరాల్లో ఎక్కువ, సెకండరీ టీచర్లు 6,000-12,000 యువాన్లు (840-1,680 డాలర్లు), గావోకావ్ కోచింగ్ టీచర్లకు బోనస్‌లు, యూనివర్సిటీ లెక్చరర్లు 10,000-20,000 యువాన్లు (1,400-2,800 డాలర్లు), ప్రొఫెసర్లు టాప్ యూనివర్సిటీలలో 20,000-50,000 యువాన్లు (2,800-7,000 డాలర్లు), రీసెర్చ్ గ్రాంట్‌లు, పబ్లికేషన్‌ల ఆధారంగా ఎక్కువ, సగటు టీచర్ వేతనం 21,400 యువాన్లు, యూనివర్సిటీ టీచర్ 40,800 యువాన్లు (2024), గ్రామీణ ప్రాంతాల్లో టీచర్ షార్టేజ్ ఉంది కానీ ప్రభుత్వం ఇన్సెంటివ్‌లు (సబ్సిడీలు, హౌసింగ్) అందిస్తోంది, టాప్ యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు అంతర్జాతీయ స్థాయి వేతనాలు పొందుతారు, ముఖ్యంగా %ఋజువీ% రంగాల్లో. గ్రంథాలయాలు విద్యా వ్యవస్థలో కీలకం, ట్సింగ్‌హువా యూనివర్సిటీ వంటి టాప్ యూనివర్సిటీల గ్రంథాలయాలు ప్రపంచ స్థాయిలో ఉన్నాయి, మిలియన్ల బుక్స్, డిజిటల్ రిసోర్సెస్, రీసెర్చ్ డేటాబేస్‌లతో, 2023లో 1,363 మేజర్ అకాడెమిక్ లైబ్రరీలు, 2020లో 3,200 పబ్లిక్ లైబ్రరీలు, 100,000 కంటే ఎక్కువ స్కూల్/యూనివర్సిటీ లైబ్రరీలు ఉన్నాయి, యూనివర్సిటీ లైబ్రరీలు జెస్టోర్, ఎల్స్‌వీర్ వంటి గ్లోబల్ డేటాబేస్‌లకు యాక్సెస్ అందిస్తాయి, ప్రాథమిక, సెకండరీ స్కూళ్లలో గ్రంథాలయాలు చిన్నవి, పాఠ్యపుస్తకాలు, రిఫరెన్స్ మెటీరియల్స్‌పై దృష్టి పెడతాయి, గ్రామీణ ప్రాంతాల్లో లైబ్రరీ సౌకర్యాలు పరిమితం కానీ డిజిటల్ లైబ్రరీలు (చైనా నేషనల్ నాలెడ్జ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ద్వారా యాక్సెస్ మెరుగవుతోంది. నిర్వహణా పద్ధతుల్లో విద్యా సంస్థల నిర్వహణ కేంద్రీకృతం, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ కరికులమ్, పరీక్షలు, ఫండింగ్‌ను నియంత్రిస్తుంది, స్థానిక ప్రభుత్వాలు ప్రాథమిక, సెకండరీ పాఠశాలలను నిర్వహిస్తాయి, యూనివర్సిటీలు స్వయంప్రతిపత్తి కలిగి ఉంటాయి కానీ కేంద్ర మార్గదర్శకాలను అనుసరిస్తాయి, టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు, ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ ఇంటిగ్రేషన్ (ఏఐ, ఆన్‌లైన్ లెర్నింగ్) నిర్వహణలో భాగం, చైనా ఎడ్యుకేషన్ మోడర్నైజేషన్ 2035 ప్లాన్ క్వాలిటీ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్, గ్లోబల్ కాంపిటీటివ్‌నెస్‌పై దృష్టి పెడుతోంది, స్పెషల్ ఎడ్యుకేషన్ కోసం 2023లో 2,000కు పైగా పాఠశాలలు, 500,000 మంది డిసేబుల్డ్ పిల్లలు చేరారు, 70 శాతం కంటే ఎక్కువ మంది బేసిక్ ఎడ్యుకేషన్‌కు యాక్సెస్ పొందారు. సవాళ్లలో గ్రామీణ-అర్బన్ విద్యా అసమానతలు, గావోకావ్ ఒత్తిడి, టీచర్ షార్టేజ్ (ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో), అధిక రోట్ లెర్నింగ్, మైగ్రెంట్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ సమస్యలు, డిసేబుల్డ్ స్టూడెంట్స్ డిస్క్రిమినేషన్ ఉన్నాయి. సంస్కరణల్లో డిజిటల్ ఎడ్యుకేషన్, వొకేషనల్ ట్రైనింగ్, ఇన్నోవేషన్-డ్రివన్ కరికులమ్‌పై దృష్టి, "డబుల్ రిడక్షన్" పాలసీ (2021) ప్రైవేట్ ట్యూషన్‌ను తగ్గించి, విద్యార్థుల ఒత్తిడిని తగ్గించే లక్ష్యం, 2024లో కూడా ఈ పాలసీ అమలు కొనసాగుతోంది, హోమ్‌వర్క్ బర్డెన్ తగ్గించడం, ఆఫ్టర్ స్కూల్ సర్వీసెస్ మెరుగుపరచడం, డివర్సిఫైడ్ ఎడ్యుకేషన్ మోడల్ ప్రోత్సహం ఉన్నాయి. చివరిగా, చైనా విద్యా వ్యవస్థ దాని కఠిన నిర్మాణం, పోటీతత్వం, రీసెర్చ్‌లో పెట్టుబడులతో ప్రపంచంలో ప్రముఖంగా ఉంది, 99 శాతం కు పైగా లిటరసీ రేటు (2015లో 96.7 శాతం, 2023లో మరింత పెరిగింది), 293 మిలియన్ల విద్యార్థులు, 6.46 ట్రిలియన్ యువాన్ల బడ్జెట్‌తో దేశ ఆర్థిక-సామాజిక అభివృద్ధికి బలమైన పునాది, అయితే అసమానతలు మరియు ఒత్తిడి వంటి సవాళ్లను అధిగమించడానికి నిరంతర సంస్కరణలు అవసరం.



దండెబోయిన అశోక్ యాదవ్,
గెజిటెడ్ హెడ్మాస్టర్, పెద్దమడూర్,
జనగాం. 9440521990.

# తారానగర్‌లో విద్యుత్ వీధి దీపాల ఏర్పాటు

• జనంసాక్షికి స్పందన






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లిలో 'జనంసాక్షి' దినపత్రిక వార్తా కథనానికి స్పందన లభించింది. అధికారుల ఆదేశాలతో శేరిలింగంపల్లి సర్కిల్ విద్యుత్ కాంట్రాక్టర్ శేరిలింగంపల్లి డివిజన్ పరిధి తారా నగర్ సాయిబాబా కమాన్ వద్ద వీధిదీపాలను గురువారం పునరుద్ధరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగైదు నెలలుగా సాయిబాబా కమాన్ వద్ద వీధిదీపాలు వెలగకపోవడంతో పాదచారులు, వాహనదారులు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి సర్కిల్ డిఇ పలు సందర్భాలలో విద్యుత్ విభాగం కాంట్రాక్టర్ తాలూకా గణేష్ కు వీధి దీపాల ఏర్పాటు నిమిత్తం ఆదేశాలు జారీ చేసిన వాటిని బేఖాతరు చేయడంతో ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు "ఆ విద్యుత్ కాంట్రాక్టర్ రూటే సపరేటు" అన్న ప్రధాన శీర్షికతో విశ్లేషణాత్మక కథనాన్ని గురువారం ప్రచురించిన విషయం విధితమే. ఈ క్రమంలో సదరు కాంట్రాక్టర్ తన సిబ్బందిని పంపించి పాడైపోయిన వీధిదీపాలను పునర్దించడంతో తారానగర్ వాసులు హర్షం వ్యక్తం చేసి 'జనంసాక్షి'కి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చింది బీఆర్ఎస్

**మర్పల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, రామేశ్వర్, సురేష్ లు అన్నారు. బుధవారం మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆవిష్కరించి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్... స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే ఆనందుకు లేదని, స్థాయిని మరిచి ఆనంద్ మాట్లాడుతున్నారని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీని బదలాం చేయాలని బిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటై యూరియా కొరత సృష్టించి అధికార కాంగ్రెస్ పార్టీని బదిలాం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్ అయ్యారని నియోజకవర్గానికి వస్తే పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. గతంలో ఆనంద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీతో నేను కార్యక్రమం చేశారని, ఆ కార్యక్రమంతో గ్రామ ప్రజలకు ఇలాంటి ఉపయోగం చెందేది కాదన్నారు. బిఆర్ఎస్



పార్టీ పది ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను నెరవేరుస్తుందన్నారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ కెసిఆర్ ఆయంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక మండలానికి 700 పైచిలుకు కొత్త రేషన్ కార్డు మంజూరయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహాలక్ష్మి పేరుతో రాష్ట్ర మందట మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రెండు లక్షల వరకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఇలాంటి మరెన్నో పథకాలను రేవంత్ సర్కార్ అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేసవిలోనే పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు చేర్పించి విద్యా వ్యవస్థను మార్పు తీసుకువచ్చారన్నారు. ఇన్ని రోజులు పార్టీ కార్యాలయం గుర్తుకు రానిది స్థానిక ఎన్నికలు సమీపించడంతో పార్టీ కార్యాలయాలు తెరిచి ప్రజలకు ఏదో చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్తే ప్రజలు అమాయకులు కారని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెకు హత్తుకుంటున్నారని రాబోయే స్థానికెల్లల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపెడుతుందని బిఆర్ఎస్ పార్టీ నేతలకు కనీసం డిపాజిట్లు దక్కవ్ అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బె షరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి నాగేష్, మన్నే సురేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పసియోధిన్, గణేష్ సురేష్, మొరంగపల్లి సురేష్, జగదీశ్వర్, సంజీవరెడ్డి, దివాకర్, సర్వేశ్, ఈశ్వర్, మహేష్, పాండు, గోపాల్, రవీందర్ రెడ్డి, శౌకత్, వినోద్ శర్మ, పాండు నాయక్, మక్బూల్, ఆంజనేయులు గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు

# బొంగ్లూరు సర్వే నెంబర్ 11లో రైతులకు న్యాయం చేస్తాం

• ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హామీ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగ్లూరు సర్వే నెంబర్ 11 లో ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న రైతులకు అన్నివిధాల న్యాయం చేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. బొంగులూరు గ్రామ సర్వే నెంబర్ 11 లో 15.20 ఎకరాల. భూమిలో ఎరుకలి , పల్లె కుటుంబాలకు సంబంధించిన రైతులు కాస్తు.కాలంతోపాటు పహానిలో. రికార్డులో నమోదయి ఉన్న రైతులు స్థానిక ఎమ్మెల్యే ను గురువారం కలిశారు. ప్రభుత్వ భూమిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రిపోర్టర్లు అందరూ కలిసి మీ భూమి మాకు ప్లాట్లుగా ఇస్తే అందులో మీకు కొంత ప్లాట్లు ఇస్తామని భూమిని. ప్లాట్లను రెగ్యులర్ చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తమను ఒప్పించి ప్లాట్లు చేశారని అన్నారు. దీంతో ఒక్కో రైతు రూ. 10 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు పెట్టుబడి పెట్టి ఇల్లు నిర్మించుకున్నామని వివరించారు. దాంతోపాటు మున్సిపాలిటీలో టాక్సీలు నల్ల బిల్లులు కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామని, దీంతోపాటు 59 జీవో కింద ఒక్కొ రైతు రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు బ్యాంకులో చాలానా కట్టామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అది తెలుసుకోకుండా కొంతమంది అధికారులు కొంతమంది



ప్రజాప్రతినిధులు, కొంతమంది రిపోర్టర్లు తప్పుడు ఆరోపణాలు చేస్తూ ఇండ్లను కూల్చేస్తామని, దానికి స్థానిక ఎమ్మెల్యే కా రణం అని రైతులను భయభ్రాంతులను గురి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ స్థానిక రైతులను, రిపోర్టర్లను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయమని అన్నారు. రిపోర్టర్ రైనా. స్థానిక రైతులైన నాకు అందరు సమానమేనని అన్నారు. కాలనీలో ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఇందిరమ్మ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. ఇందిరమ్మ కాలనీలో గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టామని, అధికారులు ఇబ్బంది పెట్టారని హామీ ఇచ్చారు. దీంతో రైతులందరూ స్థానిక ఎమ్మెల్యేకు శాలువాగప్పి సన్మానించారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు లక్ష్మయ్య. రైతులు శేఖర్ గౌడ్. ఎరుకలి మల్లయ్య. లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వము సేవలందించడానికి గెలిపించుకున్నామని అందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిను 40 వేల మెజార్టీతో గెలిపించుకొని గ్రామాల అభివృద్ధితోపాటు యువత కు.ఉపాధి కల్పించుకోవాలని కోరినట్లు చెప్పారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఆర్డీవో, తాసిల్దార్ . ఆదిభట్ల కమిషనర్లతో మాట్లాడి ఇందిరమ్మ కాలనీలోని నిర్మించుకున్న ఇండ్లపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా అన్ని సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొంగ్లూరు సర్వే నెంబర్ 11లో నివాసముంటున్న రైతులు, ఎరుకలి మల్లయ్య, చంద్రయ్య, యాదగిరి,జంగయ్య, శేఖర్ గౌడ్, నాగేష్ గౌడ్, విజయ్, బుగ్గమ్మ, ఊహ, శైలజ, పద్మమ్మ, అక్షయ గౌడ్, సాయి గౌడ్, ఎరుకల శీను, పూజ శ్రీ, ఎరుకలి మహేందర్ గౌడ్, రామస్వామి, ఐలమ్మ, మాధవి, పల్లె శ్యామల, నరహరి, పద్మ, పావని, ఇర్ఫాన్, కల్పన, శివకుమార్, శ్రీకాంత్, సరిత, కార్తీక్, మానస, రిపోర్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే బస్తీ బాటలు

**కుషాయిగూడ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** బస్తీ బాట కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతోపాటు ప్రమాదాల నివారణకు మార్గం సుగమమవుతుందని తెలంగాణ రాష్ట్ర సదరన్ పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టి జి ఎస్ పి డి సి ఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి ముషారఫ్ ఫారుకి పేర్కొన్నారు.



టీజీఎస్పీడీసీఎల్ రూపొందించిన బస్తి బాట కార్యక్రమంలో భాగంగా సైనిక్ పూరి డివిజన్ పరిధిలోని రాధిక కాప్రా గాంధీ నగర్ బస్తీలో ఆయన పర్యటించారు. సందర్భంగా కాలనీలో నెలకొన్న ప్రమాదాల అంచున ఉన్న విద్యుత్తు తీగలు స్తంభాలు విషయమై తక్షణ చర్యలకు ఆదేశించారు. గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద గల విద్యుత్తు లైన్లను వెంటనే ఏర్పాటు చేయాలని, ఇండ్లకు దగ్గరగా ఆనుకొని ఉన్న వైర్లను వెంటనే తొలగించాలని, వదలుగా వైర్లను గుర్తించి మధ్యలో అదనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రమాదాలకు కారణమైన విషయాలను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త లైన్లను స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు, చీఫ్ ఇంజనీర్ కామేష్, సూపరింటెండెంట్ ఇంజనీర్ హబ్సిగూడ ప్రతిమ షోమ్, సైనిక్పురి డివిజనల్ ఇంజనీర్ అన్వర్ పాషా, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రామ్మూర్తి,ఏఈ లు సత్యనారాయణ,రామకృష్ణ, గాంధీనగర్ వాసులు ఎన్ మహేష్ , జి సత్యనారాయణ, కృష్ణ, కుమార్, సత్యనారాయణ, బాలకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయిలో విశ్వకర్మలను ఐక్యం చేస్తాం



**జడ్చర్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** నియోజకవర్గ స్థాయిలో విశ్వకర్మలను ఐక్యం చేస్తామని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం జడ్చర్ల నియోజకవర్గ కన్వీనర్ దేవోజు మహేష్ చారి పేర్కొన్నారు. విశ్వకర్మల సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా కృషి చేస్తున్న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర వ్యాప్తంగా కార్యవర్గాన్ని బలోపేతం చేసేందుకు బుధవారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో స్థానిక సంస్థల్లో పోటీ చేయనున్న విశ్వకర్మలకు రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో జడ్చర్ల మండల పరిధిలోని గంగపూర్ గ్రామానికి చెందిన దేవోజు మహేష్ చారి నియోజకవర్గ కన్వీనర్ గా ఎన్నికైనట్లు గురువారం తెలిపారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఫౌండర్ చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి దేవోజు మహేష్ చారిని నియోజకవర్గ కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. విశ్వకర్మలు రాజ్యాధికారం సాధించేందుకు గ్రామస్థాయి నుండి బలోపేతం కావాల్సిన సమయం ఆసన్నమయ్యిందని, రానున్న స్థానిక సంస్థల్లో పోటీ చేసి క్షేత్ర స్థాయిలో పట్టు సాధించాల్సిన అవసరం ఉందని, విశ్వకర్మ నాయకత్వాన్ని గుర్తించడంలో భాగంగానే నియోజకవర్గాల వారీగా కన్వీనర్ల నియామకం చేపడుతున్నట్టు విశ్వనాథుల పుష్పగిరి తెలియజేశారు. దేవోజు మహేష్ మాట్లాడుతూ విశ్వకర్మ జాతిని చైతన్యం చేసేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తోన్న విశ్వనాథుల పుష్పగిరి బాటలో నడిచేందుకు దక్కిన అవకాశంగా ఈ నియామకాన్ని భావిస్తున్నామని, సెప్టెంబర్ 17 నుండి ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చేపడుతున్న 1500 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, తనపై నమ్మకంతో నియోజకవర్గ కన్వీనర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జాతీయ కమిటీ సభ్యులు సొల్లేటి ప్రభాకర చారి, పొలిటికల్ అనలిస్ట్ బి.జె.డి స్థపతి, చామకూర రాజు, విశ్వప్రకాశ్ ఆచారి, బాణాల ద్రోణాచారి, తంగెళ్లపల్లి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి

• రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అదేవిధంగా ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని వివిధ శాఖలు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. హక్కుదారులకు ఎలాంటి భంగం కలగకుండా న్యాయం చేకూర్చుచే విధంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చౌక ధర దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం తూనికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ఫిర్యాదుల పట్టిక, అధికారుల ఫోన్ నెంబర్లను, పనిచేసే వేళలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ప్రదర్శించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడీలలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోజువారి మెనూ పట్టికను ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు. విద్యా, నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహార తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు




చేపట్టాలని చైర్మన్ సూచించారు. ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేసే ఆహార భద్రతను పకడ్బద్ధిగా నిర్వహించాలని ఆయన సూచించారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో , వసతి గృహాల్లో ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంగన్వాడీలలో మాతా శిశువులకు పౌష్టిక ఆహారాన్ని కచ్చితంగా అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషన్ చైర్మన్ తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా...



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేక నిధులు వెచ్చించడంద్వారా అన్ని రంగాలలో తీర్చిదిద్ది విశ్వనగరం పరిధిలో ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్, హఫీజ్పేట్ పరిధిలో 19 కోట్ల 27 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి, బిటి రోడ్లు మరియు వరద నీటి కాలువ ఏర్పాటు పనులకు గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా అరికెపూడి మాట్లాడుతూ 9 కోట్ల 60 లక్షల 10 వేల రూపాయల భారీ నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్ర నాయక్ తండా, కాకతీయ హిల్స్, అయ్యప్ప సోసైటీ కాలనీలో సిసి రోడ్లు, వరద నీటి కాలువ తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ద్వారా కాలనీ ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ క్రమంలో 5. 25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణపు పనులకు మరియు వరదనీటి కాల్వ పనులకు, కాకతీయ హిల్స్ కాలనీలో 57.30 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు, పార్క్ అభివృద్ధి పనులకు, అయ్యప్ప సొసైటీలో 3 కోట్ల 77 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులు మరియు వరద నీటి కాలువ నిర్మాణపు పనులకు పిఎసి చైర్మన్ అరికెపూడి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ శంకుస్థాపన కావించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**హఫీజ్పేట్ డివిజన్ పరిధిలో...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలో 9 కోట్ల 67 లక్షల 50 వేల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు, బిటి రోడ్డు పనులకు, ఓపెన్ జిమ్ నిర్మాణం పనులకు డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి గురువారం రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ శంకుస్థాపన గావించారు. డివిజన్ పరిధి మంజీరా పైప్ లైన్ రోడ్డు లో జిహెచ్ఎంసి స్టోర్స్ నుండి కెకెఎస్ బేకరీ వరకు, డైమండ్ టవర్స్ నుండి సాయి తిరుమల మెడికల్ జనరల్ స్టోర్ వరకు 3.42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులకు, కెకెఎస్ బేకర్స్ నుండి మై హోమ్ జువెలర్స్ వరకు, కలికి హైట్స్ నుండి మైహోంజువెల్ వెనుక గేటు వరకు 2.45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు, హఫీజ్పేట్ ఫ్లైఓవర్ వద్ద 3.80 కోట్ల 50వేల రూపాయల అంచనా వ్యయంతో హెచ్డిఎఫ్సి బ్యాంకు నుండి జలమండలి, ఎస్బి రిజర్వాయర్ వరకు చేపట్టనున్న సిసి రోడ్డు, బిటి రోడ్డు పనులతో పాటు హఫీజ్పేట్ ఫ్లైఓవర్ కింద క్రీడా మైదానం మరియు సుందరీకరణ పనులతో సహా జనప్రియ నగర్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అరికెపూడి, పూజిత జగదీశ్వర్ గౌడ్, వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం చిరస్మరణీయం



**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు అటవీ శాఖ ఆద్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ వికారాబాద్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , జిల్లాలోని ఐదు రేంజ్ ల రేంజ్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్స్ మరియు బీట్ ఆఫీసర్స్ అమరవీరులకు నివాళులర్పించారు. తర్వాత జిల్లా స్థాయి సమావేశంలో భాగంగా ప్లాంటేషన్ కంప్లీట్ అయిన తర్వాత జిల్లాలోని వివిధ నర్సరీలలో మిగిలి ఉన్నటువంటి మొక్కల నిర్వహణ మరియు ఆ మొక్కలను కాపాడడం గురించి చర్చించడం జరిగింది. వర్షాలు ఇంకా కురుస్తున్నందున అవెన్యూ ప్లాంటేషన్ కి అనువైన ప్రాంతాలను గుర్తించి ప్లాంటేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. అటవీ శాఖకు చెందిన వివిధ అంశాలను కూలంకుషంగా చర్చించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి జ్ఞానేశ్వర్ , వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ శ్యాం కుమార్ , ధారూర్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ తాండూరు రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి సరస్వతి , పరిగి రేంజ్ ఆఫీసర్ ప్రతిమ, కొడంగల్ రేంజ్ ఆఫీసర్ సవిత ఆయా రేంజ్ ల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధులు, ఇందిరమ్మ ఇండ్లు సహా తదితరాంశాలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలలో చాలా నెమ్మదిగా గ్రౌండింగ్ సాగుతోందని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డ్ ఆఫీసర్లతో లబ్ధిదారులందరినీ పిలిపించి గ్రౌండ్ చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఎంపీడీవోలు ఏపీఎంలతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించే సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి తెలియజేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలో గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు వారానికి ఒకసారి లేదా పది రోజులకు ఒకసారి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాంకులకు సంబంధించి క్లీనింగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎంపీడీవోలు అందరూ తమ పరిధిలోని సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా విద్యా సంస్థల్లో నీరు నిల్వ ఉండే ఆస్కారం లేకుండా, అదేవిధంగా పిచ్చి గడ్డిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ డిఈ విఠోబా, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దసరాలోపు హ్యాండ్లూం ఎక్సలైన్స్ పూర్తి చేయాలి

- కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** దసరా లోపు హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ పను లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సెంటర్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్సెన్స్ ను సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పట్నాయక్ మాట్లా డుతు బ్యాలెన్స్ పనులు తొందరగా కంప్లీట్ చేయవల సినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ. రతన్ కుమార్ ఓ ఎస్ డి టెస్కో, హైదరాబాద్ శ్రీలత టెస్కో హైదరా బాద్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ డి.బాబు, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ మహబూబ్నగర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 15న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి

- ఎంఎస్పీ జిల్లా కోఇంచార్జీ మల్లిగారి యాదగిరి



**చేర్యాల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక చేర్యాల మండల కేంద్రంలో విహెచ్పిఎస్, జిల్లా నాయకుడు సుతారి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెస్పి ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్పి జిల్లా కోఇంచార్జ్ మల్లిగారి యాదగిరి హాజరై మాట్లాడుతూ.. పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేయూత, దివ్యాంగుల పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ నెల15న తలపెట్టిన ఎమ్మార్వో కార్యాలయం ముట్టడికి, చేర్యాల పరిసర గ్రామాల, వితంతువులు,ఒంటరి మహిళలకు, బీడీ, చేనేత, గీత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మార్వో కార్యాలయ ముట్టడిని పెద్ద ఎత్తున విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సనవాల ప్రసాద్, మండల ఇంచార్జ్ మాదాసు యాదగిరి, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ప్రాధాన్యం

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- అమీన్పూర్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఎస్పీ



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు మొదటి ప్రాధాన్యతను ఇస్తామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం అమీన్పూర్ పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి ఇక్కడ నమోదు అవుతున్న కేసుల గురించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ మండల పరిధిలో ఎక్కువగా ఐటి ఉద్యోగులు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల్లో పనిచేసేవారు ఎక్కువగా సైబర్ దోపిడీలకు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. ప్రజలు అధిక ఆదాయం కోసం అనవసరమైన తప్పిదాలకు పోయి నష్టపోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అమీన్పూర్ పరిధిలో శాంతి భద్రతల విషయంలో పోలీసులను ఆయన అభినందించారు. పండగల వేళ ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఊర్లకు వెళ్లేవారు ఇళ్లల్లో విలువైన వస్తువులు ఉంచకూడదన్నారు. ఇంట్లో లేకపోయినా దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలను అదుపు చేసేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయనతోపాటు పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ సిబ్బంది ఉన్నారు.

# గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా చెల్లించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** జిల్లాలో గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు గ్రంథాలయ పన్ను వసూలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ జోగులాంబ గద్వాల జిల్లాకు గ్రంథాలయ పన్ను, 8 శాతం ఆస్తి పన్నుపై వివిధ గ్రామపంచాయతీల నుంచి, మున్సిపాలిటీల నుంచి రావాల్సిన గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా చెల్లించాలని మున్సిపాలిటీ కమిషనర్లకు,జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ అధికారి,జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీ కమిషనర్లు, కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- ఆర్డిఓ జనార్దన్ రెడ్డి



**వెల్దండ, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ జనార్దన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయా గ్రామాలలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ఆర్డీవో జనార్థన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదులతో పాటు రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. అదే విధంగా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులను దరఖాస్తులను స్వీకరించి అర్జీదారులకు న్యాయం న్యాయం జరిగేలా చూడాలన్నారు. ముసురు వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. తహసిల్దార్ భీష్వ కార్తీక్‌కుమార్, ఉప తహసీల్దార్లు కిరణ్ కుమార్,హరిందర్ రెడ్డి, ఆర్ఐ శంకర్‌నాయక్ లతోపాటు జూనియర్ అసిస్టెంట్లు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# చేర్యాలలో యూరియా కోసం రైతుల ధర్నా



**చేర్యాల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** యూరియా కోసం చేర్యాలలో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం యూరియా బస్తాలు సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తాము వేసిన వరి పంటకు సకాలంలో యూరియా వేయకపోవడంతో అధికంగా పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం గత నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్న కేంద్ర ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగు పడినట్లు చరిత్రలో లేదు అంటు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోవులకు ఇబ్బంది కలుగుతుందని స్థానిక చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ వేముల నవీన్, తహసీల్దార్ దిలీప్ నాయక్ ఆందోళనకారులతో మాట్లాడి సర్ది చెప్పి వ్యవసాయ అధికారుల దృష్టికి ప్రతి రైతుకు యూరియా అందేలా చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.

# అటవీ భూముల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** అటవీ భూములను సంరక్షించాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం కాన్ఫరెన్స్ హాల్లో అటవీ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అటవీ భూములు లింగంపల్లి చిన్న జట్రం బోయిన్పల్లి కోటకొండ అమ్మిరెడ్డిపల్లి తిరుమలపూర్ అభంగాపూర్ ఎక్లాస్పూర్ బైరంకొండ, ధన్వాడ మండలంలోని కొండాపూర్ కిష్టాపూర్ గోట్టూరు, మద్దూరు పల్లెర్ల తదితర గ్రామాలలో అటవి భూమి ఉందని తెలిపారు. పిఓబి భూభారతి క్రింద కొన్ని టాలీ కావడం లేదని అధికారులు తెలిపారు. అసైన్మెంట్ ల్యాండ్, ఫారెస్ట్ ల్యాండ్ వెరిఫై చేయాలి తహసీల్దార్ లు సర్వ్ నెంబర్ ద్వారా రికార్డ్స్ వెరిఫై చేయాలని వారం రోజుల పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ శ్రీను ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి,ఏడి సర్వేయర్ ఆర్డిఓ రామచందర్ నారాయణపేట తాసిల్దార్ అమరేందర్ ధన్వాడ తహసీల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన సదస్సు



**గట్టు, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** గట్టు మండలం ముచ్చొనిపల్లి గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్నటువంటి కౌన్సిలర్స్అనూష ప్రతాప్ గౌడ్, ప్రకాష్, వీరేష్ గౌడ్, అనువారు బ్యాంకు యొక్క ఆర్థిక అక్షరాస్యత, అవగాహన ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ గారు హాజరు కావడం జరిగింది. మాజీ ఎంపీపీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత గురించి సంపాదించిన డబ్బును ఏ విధంగా ఉపయోగించుకొని అట్టి డబ్బును వృధా చేయకుండా వాటిని తమ అవసరాలకు అదేవిధంగా ఆర్థిక పరమైన వాటికి తప్పకుండా ఉపయోగించుకోవాలని అనే విషయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని మరియు బ్యాంకు సేవలు సైబర్ క్రైమ్ గురించి, ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# డివిజన్ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



**అమీన్పూర్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** భారతి నగర్ డివిజన్ పరిధిలో ప్రజల సమస్యలు అభివృద్ధి పనులపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పేర్కొన్నారు. గురువారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు కట్టుబడి ఉన్నామని, ప్రతి కాలనీలో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రోడ్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఐ.జీ కాలనీలో డ్రైనేజీ పనులు, మ్యాక్ సొసైటీ కాలనీలో కమ్యూనిటీ హాల్, ఈఎస్ఐ రోడ్‌లో ఇనుప జాలి ప్రహరీ పనులు, బొంబాయి కాలనీ రైతు బజార్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలో కావలసిన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ దేవేందర్, ఏఈ ఫైజాన్ ఉన్నారు.

# సార్వజనీక పాదయాత్ర విజయవంతం చేయండి

- ఈనెల 22న బతుకమ్మ సంబరాలు
- వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** సార్వజనీక పాదయాత్ర- కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి మురళీకృష్ణ ఆలయంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో కార్తీక మాసంలో తేదీ 09-11-2025, ఆదివారం ఉదయం 08.00 గంటలకు విశ్వశాంతి కొసం సదాశివపేట బసవేశ్వర మందిరం నుండి తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర దేవస్థానం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట వరకు భక్తులచే పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్ర అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో అభిషేకము, పూజా కార్యక్రమం, కార్తీక మాస వనభోజనాలు ఉంటాయని తెలిపారు.

**ఈనెల 22న సామూహిక బతుకమ్మ సంబరాలు..**

సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయం, కందిలో ఈ నెల 22 న మధ్యాహ్నం 12 గంటలకు సామూహిక బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పపల్లి నర్సింలు తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, మహిళా ప్రధాన కార్యదర్శి గొర్రెగట్టు శారద తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతి వనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : భూమి కోసం విముక్తి కోసం దోపిడికి వ్యతిరేకంగా తిరగబడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ఇంద్రవెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని, ఎట్టకేలకు ఆకల నెరవేరిందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన మంత్రి జూపల్లి ఇంద్రవెల్లిలో స్మృతి వనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, అవసరమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయలతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ స్మృతి వనం వద్ద ఏటా ఆదివాసి అమరులకు స్వేచ్ఛా వాతావరణంలో నివాళులు అర్పించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ,సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల విలువగల ట్రైకార్ యూనిట్ల పంపిణీ చేశారు. ఆయన వెంట ఖానాపూర్ ఎంఎల్ఏ వెడమ బొజ్జు ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్లు పేదల ఇళ్లలో ఆనంద దీపం
- ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి

బోథ్, సెప్టెంబర్ 11(జనంసాక్షి) : పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఇందిరమ్మ ఇళ్లు పేదల ఇళ్లలో ఆనంద దీపం అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు...గురువారం బోథ్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ నమూనా భవనాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు..అనంతరం మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో నూతనంగా నిర్మించిన డార్మెటరీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తెలిపిన సమస్యల పై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక పరిచయ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లు,కళ్యాణ లక్ష్మి తదితర సంక్షేమ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన బోథ్ ఎక్స్ రోడ్ నుండి బోథ్ వరకు డబ్బులు రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేయాలని అలాగే నియోజకవర్గానికి మరో రెండు వేల ఇళ్లు కేటాయించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని వచ్చారా కుంటాల గాయత్రి కనకాయి జలపాతాలను అభివృద్ధి చేసి వాటికి నిధులు కేటాయించాలని అలాగే బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని, భజారత్నూర్ మండలంలోని దేగామా ప్రాజెక్ట్ కింద ఉన్న బాధితులకు నష్టపరిహారం అందించేలా కృషి చేయాలని భరంపూర్ నుండి మార?ండి వరకు వచ్చే ఘాట్ రోడ్డు ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ ఎంపీ గోడెం నాగేష్ మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అందులో భాగంగానే కుండాలలో నాలుగు కోట్ల వరకు నిధులు మంజూరుతో పనులు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అభివృద్ధి పనులు చేస్తున్నాము పీఎం జన్ మన్ కింద ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు..దేశంలో 75వేల కోట్ల ఖర్చు పెట్టీ పౌష్టికాహారం అందజేస్తున్నమని వ్యవసాయానికి సోలార్ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు..ఆదివాసులు ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు.

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గాన్నికి దాదాపు ఐదు వేల వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని వాటికి దాదాపుగా 250 కోట్ల వేచించామన్నారు.రెండు వేల పై చిలుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారని పూర్తిగా నిరుపేదలకు లక్ష రూపాయలు కూడా లేని నిరుపేదలకు లోన్ రూపంలో నిధులు మంజూరు చేస్తామన్నారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు. అలాగే నియోజకవర్గం ఏ అధికారైన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో లంచాలు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు ఏ అధికారి దగ్గర వారం రోజుల నుంచి ఫైల్ పెండింగ్లో ఉండకూడదని హెచ్చరించారు..మళ్ళీ వచ్చే పర్యటనలో ఉదయం 9 గంటల నుండి రాత్రి10 వరకు సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ప్రజల సమస్యలను తెలుసుకుంటారని వెంటనే అధికారికి వినతిపత్రం లేదా వాట్సాప్ ద్వారా



తెలియజేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నరూ దాదాపుగా నియోజకవర్గంలో 1331 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. మండల స్థాయిలో ఏ దరఖాస్తు వచ్చిన వారం రోజుల్లో పార్టీ పరిష్కారానికి కృషి చేయాలన్నారు..అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను 1.36 కోట్లను అందించామన్నారు..

సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలని పెట్రోల్ బంకులు బస్సులు తదితర వాటిని అందించి వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారన్న చేశారు.. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మంత్రి ముందుఉంచగా బదులిస్తూ బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కు శతవిధాల ప్రయత్నిస్తాను కానీ హామీ ఇవ్వను అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విటల్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, అదనపు పాలనాధికారి శ్యామల దేవి,ట్రైనీ కలెక్టర్ సలోని, ఎస్పి అఖిల్ మహాజన్, ఆర్డీఓ జెడ్పి సీఈఓ మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి మాజీమంత్రి ఇంద్రకరణ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, బోథ్ ,సొనల మండల తహసిల్దార్లు ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సరఫరా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

నర్సింహులపేట సెప్టెంబర్ 11 (జనంసాక్షి): నర్సింహులపేట మండలంలోని పెద్దనగరం గ్రామంలో ఉన్న యూరియా సరఫరా కేంద్రాన్ని జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) సుధీర్ రామ్ నాథ్ కేకన్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా జరుగుతున్నదా అనే దానిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భనలో స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్ కూడా పాల్గొన్నారు. వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన యూరియాను సమయానికి, పారదర్శకంగా అందించాలన్న దానిపై అధికారులు దృష్టి సారించారు.

# యూరియా బస్తా కోసం పడిగాపులు

- చివరకు దక్కింది ఒక బస్తా మాత్రమే

కాటారం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) : వ్యవసాయం నాటు పెట్టి రెండు నెలలు దాటింది, చివరికి నా పొలంలో యూరియా లేకుంటే పంట చేతికి రాదని ఆవేదనతో కుటుంబ సభ్యులు ఉదయం నుంచే రేగులగూడెం రైతు వేదిక వద్ద కాపులు కాస్తే మిగిలింది ఒక బస్తా మాత్రమే. ఇన్నాళ్లు కాలయాపన ఇచ్చిన బస్తాకు అధికారులు బస్తాలను లైన్ లో నిలబెట్టి చూపిస్తూ బస్తా ఇస్తే ప్రసాదం మాదిరిగా ఉంటే రైతు పొలంలో చెల్లెది ఎప్పుడు పంట బాగుపడుతుందా అధికారులు చెప్పాలి. రైతుకు సరిపడే వ్యవసాయ లెక్కల ప్రకారం యూరియా లేకుంటే ఎట్లా పంట బాగుపడుతుంది పైకి వస్తుంది. దిగుబడి వస్తుంది అధికారులు చెప్పాలి. ఒకరోజుతో సరిపోయే పని కాదు అవసరం ఎక్కువ వచ్చే తక్కువ బస్తాలు ఇలాంటి పరిస్థితులు తెలంగాణ ప్రభుత్వం స్పందించాలి. అధికారుల లెక్కల ప్రకారం ఎంత యూరియా అవసరం ఉంది. ఎంత వస్తుంది అనే విషయం గమనించాలి , రైతు కుటుంబాలు పెట్టుబడి పెట్టి పొలంలో పంట



వస్తుందని ఆశించే సమయంలో బస్తాలు దొరక్క పంట రాదని దిగుబడి కుటుంబాలు నానా వ్యవస్థ పడుతున్నారు. కొరత ఎక్కడుందో కానీ రైతులకు కావాల్సింది యూరియా బస్తాలు రైతులు, తమ పిల్లల చదువు కొరకు ఎంతో ఖర్చులు భరిస్తున్నారు .కానీ రైతు కుటుంబాలకు ఆశించిన స్థాయిలో పంట రాదని బాధపడుతున్నారు. ఎందుకో ఏమో గాని కుటుంబాలు రైతులు పంట వేసి బస్తాల కొరకు చూసిన సందర్భాలు గతంలో లేవు, ప్రభుత్వం స్పందించి కొరత తీర్చి ఈ ప్రాంతవాసులను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## విధులకు హాజరుకాని కాంట్రాక్టు వైద్యుల జీతాలుకోత విధించాలి

- విధులకు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి) : ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వైద్యులు విధులలో అలసత్వం వహిస్తే జీతాలలో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యశాల సూపరిండెంట్ విద్యావతిని ఆదేశించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ సామాజిక వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ను ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను జనరల్ వార్డును బ్లడ్ స్టోరేజీ యూనిట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నట్టు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలు కోతలు విధించాలని అదేవిధంగా డయాలసిస్ కేంద్రానికి వచ్చే పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని వైద్యశాల సూపరిండెంట్ కు ఆదేశించడం జరిగింది. వైద్యశాలలో బ్లేడ్ స్టోరేజ్ యూనిట్ కు భవన నిర్మాణం పూర్తి అయిందని సిబ్బందిని నియమిస్తా నని



పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి వసతి గృహములోని స్టోర్ రూమ్ ఉన్న నిత్యవసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ కు సూచించారు. వసతి గృహానికి కావలసిన మరమ్మతులను పరిశీలించి ప్రహరీ గోడ నిర్మాణం కిటికీలు తలుపులు మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టాలని త్వరలోనే నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపర్డెంట్ విద్యావతి, ఆర్ఎంఓ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్




భీమదేవరపల్లి సెప్టెంబర్11(జనం సాక్షి) : పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.విజ్ఞాన కేంద్రంలో ఫోటో గ్యాలరీ,సిసి రోడ్ నిర్మాణ పనులు, ల్యాండ్ స్కేపింగ్ పనులు, ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి పర్యాటకశాఖ డిఈ ధనరాజ్, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు తప్పనిసరిగా శనివారం నాటికి పూర్తి కావాలన్నారు.మిగిలిన పనులలో ఫర్నిచర్, గ్లాస్ ఫిక్సింగ్ పెయింటింగ్ ప్లాంటేషన్,తదితర పనులు వేగంగా శనివారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పర్యాటకశాఖ ఏటీవో సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ

- జిల్లాలో యూరియా కొరత ఉందన్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల


మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి): సహకార, వ్యవసాయ శాఖల సమన్వయంతో సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, లతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లాలో యూరియా సరఫరా (పంపిణీ)పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని 18 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా



కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్లస్టర్ల వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. జిల్లాలో 44 యూరియా అమ్మకాల కేంద్రాలు, 20 రైతు వేదికల ద్వారా మొత్తం 64 కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మరో 10 కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేశామన్నారు. ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేశారని, ఇప్పటివరకు 27,347 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని, జిల్లా కలెక్టర్ నిత్య పర్యవేక్షణలో రైతులకు 44 సొసైటీలకు అనుసంధానంగా తాత్కాలికంగా విక్రయ కేంద్రాలుగా 20 రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు వారి వారి గ్రామాలలోనే యూరియాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అందువలన రైతులు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా సమయం వృధా చేయకుండా వారి వారి గ్రామాలకే యూరియా సరఫరా చేయడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. రైతు భరోసా పోర్టల్ లో ఉన్నటువంటి వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు.

## బెంగాలీ ఉపాధ్యాయులను నియమించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి
- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని బెంగాలీ ప్రజలు నివసించే గ్రామాల్లో విద్యార్థులకు మాతృభాషలో విద్యను బోధించేందుకు బెంగాలీ ఉపాధ్యాయులను నియమించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులో ఎమ్మెల్యే హరీష్ బాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఇక్కడి ప్రజలు విద్యాపరంగా ఎదుర్కొన్న సమస్యలను ఘోష్ కు వివరించారు. సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ మండలంలో మెజార్టీ గ్రామాల్లో బెంగాలీ కులస్తులు నివాసం ఉంటున్నట్లు అలాగే కౌటాల, చింతలమానపల్లి, సిర్పూర్ టి మండలాల్లో బెంగాలీ కులస్తులు నివాసం ఉంటున్నారని తెలిపారు. త్వరలోనే విద్యాశాఖ ఉన్నత అధికారులతో ఈ విషయాన్ని చర్చించి బెంగాలీ ఉపాధ్యాయులను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్యసాచి గోష్ హామీ ఇచ్చారు.

## విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లోనూ రాణించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలలో రాణిస్తూ, సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన పెంచుకోవాలని, మానవ విలువలను కాపాడాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ జి.దిలీప్ కుమార్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమ నిర్వహణ ఒక ముఖ్య ఘట్టమని అన్నారు. నిజాయితీ, పట్టుదల, సేవా దృక్పథం ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయగలరని తెలిపారు. నాయకత్వ లక్షణాలు పాఠశాల స్థాయిలోనే నేర్చుకోవాలని, అందుబాటులో ఉన్న వనరులతోనే ఎక్కువ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. నాయకత్వం అనేది అధికారం కోసం కాదని, సేవ కోసం అని, సరైన నిర్ణయం తీసుకోవడంలో సామాన్యుడికి, నాయకుడికి భేదాలు ఉంటాయని, పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలు మాట్లాడగలుగుతారని, డైవర్సిటి వల్ల ఇన్నోవేషన్, నాలెడ్జ్ పెంపొందుతాయని తెలిపారు. మంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్, అర్హత వల్ల నేర్చుకోవడం సులభమని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని, నిర్ణయం తీసుకోవడంలో నాణ్యత పాటిస్తే పరిస్థితులు మారతాయని, సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఇంటర్ తర్వాత ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ప్రతి దానిలో నిర్ణయం తీసుకోవడమే ప్రాధాన్యమని తెలిపారు. మంచి నిర్ణయంతో జరిగే మార్పులతో జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుండి నడిపే అవకాశం ఉంటుందని తెలిపారు. పాఠశాల ఎన్నికల ద్వారా ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ఇతర విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. యువ నాయకులను అభినందిస్తూ క్రమశిక్షణ, నైతికత, సేవాభావం, నాయకత్వం వంటి విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఇన్వెస్టిచర్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామిక భావనలు, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని అన్నారు. అంతకు ముందు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 11(జనంసాక్షి) : గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి సాదాబైనామాల దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, భూ పరమైన వివాదాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన సాదాబైనామ కు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని, అందులో ఎన్ని నోటీసులు జనరేట్ చేసి సర్వే ప్రక్రియ పూర్తి చేశారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి, పెండింగ్‌కు గల కారణాలను కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓ లాగిన్ లో ఉన్న విరాసిత్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, పేరు, సర్ నెమ్, తదితర పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని, అదేవిధంగా భూ భారతి అప్లికేషన్‌లో నమోదవుతున్న సాదా బైనామాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, గ్రీవెన్స్ దరఖాస్తులు వాటి పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025

# వీర తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** నాది వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బిజెపి మతం రంగు పూసి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా సిపిఎం అగ్రనేతలకు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.. అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించాయని చెప్పారు. ఎంతోమంది ముస్లిం నాయకులు నాయకత్వం వహించి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. నాడు పీడత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని చెప్పారు. దేశ స్వతంత్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి పార్టీ లేదని, కానీ ఆ పోరాటాన్ని ముస్లిం హిందువుల మధ్య జరిగినట్లు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. జిల్లా నలుములల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు నాయకులు కృష్ణయ్య, లతీఫ్, చంటి, గోపి, గోవర్ధన, అరుణ, పులమ్మ, బాలాజీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**చింతలపాలెం, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతిలో జరుగుతున్న సైన్స్ క్లాసు సందర్శించి విద్యార్థుల యొక్క నోటు బుక్స్ ను పరిశీలించి నిజ జీవితంలో ఉపయోగపడే వాటి బేసిక్ కెమికల్ ఫార్ములాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యా యులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నారాయణరావు, విద్యార్థులు, ఆర్ఐలు వాసుదేవరావు ,ఆత్రేయ,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసుల నిందితుడు అరెస్ట్..

- రూ 2.5 లక్షల నగదు స్వాధీనం
- నిందితుడిపై వందకు పైగా కేసులు, పలు సార్లు జైలు జీవితం



**దేవరకొండ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** గత ఏప్రిల్ నెలలో దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ నివాసి రాపోతు రమేష్ ఇంట్లో జరిగిన దొంగతనం (6 లక్షల నగదు, 2.2 తులాల బంగారం) కేసులోని నిందితున్ని అరెస్టు చేసినట్లుగా ఏఎస్పీ మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా కళ్యాణ పట్టణం చెందిన నిందితుడికి చెడు సాహసం, చెడు అలవాట్లు అయ్యాయని, జూదం, పేకాట, క్రికెట్ బెట్టింగ్ పెట్టే వాడని, నిందితుడు తాళం వేసిన ఇండ్లలో దొంగతనం చేయడం సిద్ధహస్తుడని, నిందితునిపై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సుమారు 100 పైచిలుకు కేసులు ఉన్నాయని తెలిపారు.నిందితుడు దొంగతనం లోని కొన్ని డబ్బులను ఖిల్లా పార్కులో దాచి పెట్టి వాటిని తీసుకొని వెళ్లామని దేవరకొండకు రాగ పోలీసులు అతడిని అనుమానించి పట్టుకొని అతని వద్ద ఉన్న సుమారు రెండున్నర లక్ష సొమ్మును సీజ్ చేసారని తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో ఎస్సై మరియు సీఐ వెంకటరెడ్డి పర్యవేక్షణలో, ఏఎస్ఐలు నారాయణరెడ్డి మరియు సిబ్బంది అందరూ ఏర్పడి దొంగతనం చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారని తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన పోలీస్ అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**హాలియా, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల స్పెషల్ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు గురువారం నాడ అనుముల మండలం హాలియా పట్టణంలో నీ ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ కేజీబీవీ మరియు ప్రాథమిక ఉపకేంద్రం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి ని సందర్శించి నారు ఈ సందర్భంగా హాస్టల్స్ లలో వారు గమనించిన విషయాలను వార్డెన్స్కు సూచిస్తూ హాస్టల్స్ లోని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని కూరగాయల మొక్కలు ఆకుకూర ముక్కలు నాటాలని వాటి ద్వారా వచ్చిన ఆకుకూరలు కాయగూరలను పంటకు ఉపయోగించాలని తెలిపినారు వార్డెన్స్ స్థానికంగా ఉంటూ హాస్టల్ లో ఉండే పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని వారికి ఏదైనా ఇబ్బంది అయితే వెంటనే స్పందించాలని తెలిపినారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కోదాడ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం కోదాడ మండలం నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి లో జరుగుతున్న మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు.మీరు భవిష్యత్ లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువు వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సాహించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, ప్రధాన ఉపాధ్యాయురాలు వసంత, అధ్యాపకులు శైలజ, ఆర్. ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి దారిన సన్న బియ్యం

- మూడు పువ్వులు ఆరు కేజీలుగా రేషన్ డీలర్ల వ్యాపారం



**చింతకాని, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** చింతకాని మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో ఉచితంగా పంపిణీ అవుతున్న సన్న బియ్యం పక్కదారి పడుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, కొందరు డీలర్ల స్వార్థపూరిత వ్యహారాలతో పీడీఎస్ బియ్యం నేరుగా బ్లాక్ మార్కెట్లోకి వెళ్లిపోతోంది.సాధారణంగా లబ్ధిదారులు ప్రతి నెలా బయోమెట్రిక్ ద్వారా తమ రేషన్ తీసుకోవాలి. కానీ ప్రస్తుతం కొందరు కార్డుదారులు డీలర్లతో కుమ్మక్కై బియ్యం బదులుగా నగదు తీసుకుంటున్నారు. కిలోకు రూ.12 నుంచి రూ.15 వరకూ డీలర్లు డిమాండ్ చేయడంతో, కొందరు లబ్ధిదారులు తమ కోటాలో బియ్యం తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు.ఈ పరిస్థితిని డీలర్లు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. లబ్ధిదారులు సున్నితంగా సహకరిస్తుండడంతో, బియ్యం భారీగా బ్లాక్ మార్కెట్లోకి జారుతోంది. ఇటువంటి దందా అధికారుల కంటపడినా, చర్యలు లేకపోవడం గమనార్హం. పౌర సరఫరాల శాఖ నిద్ర లేచేంతవరకూ, ఈ వ్యవస్థలో అవినీతి అణగదగ్గ అంశంగా మారుతుంది.

### ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు..

ఈ వ్యవహారంపై కొంతమంది అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ, స్పందించకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. 'విజిలెన్స్ దాడులు చేసినప్పుడు బియ్యం పట్టుబడుతున్నా, తర్వాత మళ్లీ ఇదే తంతు తిరిగి మొదలవుతోంది' అనే వాదన ప్రచారం పొందుతోంది.

### కార్యాచరణ అవసరం..

ఈ పరిస్థితుల్లో డీలర్ల అక్రమాలపై చర్యలు తీసుకొని, పీడీఎస్ బియ్యం నిజమైన లబ్ధిదారుల వరకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సర్వేయర్ల సప్లమెంటు పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్సుడ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్షను సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.గురువారం సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్సుడ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి అదనపు కలెక్టర్ ఛాంబర్లో సమన్వయ సమావేశ నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. థియరీ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, ప్లాటింగ్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బందిని నియమించాలని డిఎంహెచ్ఓ లలితా దేవికి సూచించారు. పరీక్ష కేంద్రం వద్దకు ఇతరులు ప్రవేశించకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సమన్వయ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సి. రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రుద్రమ చెరువును లక్నవరం సరస్సుగా మార్చేందుకు కృషి చేస్తా..



**తుంగతుర్తి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామంలో గల రుద్రమ చెరువును వరంగల్‌లోని లక్నవరం సరస్సుగా మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు గురువారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామ శివారులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రుద్రమ చెరువును టూరిజం అధికారులతో కలిసి చెరువుతోపాటు పరిసరాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. కడియం పరమేష్, టూరిజం శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ, స్థానిక తహసిల్దార్ దయానందం, డి ఈ విద్యాసాగర్ రావు, ఏఈ లు మణికంఠ, అజీష్, తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



**చింతలపాలెం, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో నిర్మిస్తున్న రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్,వెల్లటూరు వద్ద ముక్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వెల్లటూరు ముక్యాల బ్రాంచ్ కెనాల్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం హైదరాబాద్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి వేగవంతంగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారని తెలిపారు.

జిల్లాలో యూరియా సరిపోను ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సురేందర్ రెడ్డి,ఇరిగేషన్ ఈఈలు అశోక్,సత్యనారాయణ,డిఈ స్వామి,ఏఈ శ్రీనివాస్,ఎఫ్ఆర్ఓ ఆదిత్య, అధికారులు సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీ ఘటనపై హైడ్రా ఆరా

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** పాతబస్తీలోని యాకుత్‌పురా డివిజన్ మౌలాకా చిల్లాలోని మ్యాన్ హోల్‌లో పడిపోయిన చిన్నారికి ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో హైడ్రా ఊపిరి పీల్చుకుంది. కాని ఈ ఘటనను తీవ్రంగా పరిగణించింది. ఇందుకు గల కారణాలను తెలుసుకునే పనిలో నిమగ్నమైంది. బాధ్యులు ఎవరనేదానిపై ప్రాథమికంగా వెంటనే దర్యాప్తు చేసింది. ఈ మేరకు బుధవారం మ్యాన్ హోల్ తెరిచినప్పటి నుంచి గురువారం ఉదయం చిన్నారి పడిపోయిన వరకు.. అక్కడి సీసీటీవీ ఫుటేజీను తెప్పించుకుని పరిశీలిస్తోంది. అలాగే స్థానికంగా పని చేస్తున్న హైడ్రా, జలమండలి, జీహెచ్ ఎంసీ విభాగాలతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసింది. ప్రాథమిక సమాచారం మేరకు స్థానిక కార్పొరేటర్ ఆదేశాలమేరకు.. అక్కడ మ్యాన్‌హోల్‌ను తెరచి మట్టి తీసే పనిని హైడ్రా చేపట్టింది. కొన్నేళ్లుగా మట్టి పేరుకుపోవడంతో గట్టిగా మారి తొలగించడానికి వీలులేకుండా పోయింది.

### 9000113667 నంబరుకు సమాచారం ఇవ్వండి

వర్షాకాలం వరద పోయేందుకు వీలుగా మ్యాన్‌హోళ్ల మూతలు తెరవడం.. వరద తగ్గగానే వాటిని తిరిగి మూత వేయడం జరుగుతోంది. మ్యాన్‌హోల్ మూత తెరచి ఉన్నంత వరకు అక్కడే మెట్ సిబ్బంది ఉండేలా జాగ్రత్తలు హైడ్రా తీసుకుంది. ఒక వేళ ఎక్కడైనా పొరపాటున మ్యాన్ హోల్ మూత తెరచి ఉంటే.. ఆ సమాచారాన్ని 9000113667 నంబరుకు ఫోను ద్వారా తెలియజేయాలని హైడ్రా ఒక ప్రకటనలో కోరింది.

## సమాజ నిర్మాణంలో కాంగ్రెస్ కీలక పాత్ర



**భద్రాచలం, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సమాజ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం అన్నారు. గురువారం స్థానిక హరిత టూరిజం లో చింతిరాల రవికుమార్ అధ్యక్షతన జరిగిన దళిత కాంగ్రెస్ ప్రజా అవగాహన సదస్సుకు ప్రీతం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ల అభ్యున్నతికి అన్ని విధాలా లబ్ధి చేకూర్చి ఇంకా మరిన్ని పథకాల అమలుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. రానున్న కాలంలో ఎస్సీల ఆర్థిక సామాజిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి తమ పార్టీ కట్టుబడి ఉన్నదని అన్నారు. ఇప్పటికే కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క ఎస్సీ ఓటరు తమ ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి సమాజ ఐకమత్యం, రాజకీయ బలం చాటి చెప్పాలని తెలిపారు. డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, కులాలు, మతాలు, జాతులు కలసిన సమగ్ర పార్టీ గా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలు కరువు

- ఒకే బెడ్‌పై ఇద్దరు, ముగ్గురు పేషెంట్లుకు వైద్య సేవలు
- నూతన ఆసుపత్రి భవనం ప్రారంభించాలని ప్రజలు డిమాండ్




**కల్లూరు, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** వర్షాకాలం సీజన్ కావడంతో దోమలఉధృతి అధికంగా ఉండటంతో ప్రజలు జ్వరాల బారినపడి సరైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ కాలువల్లో మురుగునీటి నిల్వలు పేరుకుపోవడం, రహదారుల పై చెత్తాచెదారంతో అపరిశుభ్రత వాతావరణం నెలకొనటం, దోమలు, ఈగలు విజృంభించి ప్రజలు టైఫాయిడ్ వైరల్ ఫీవర్ సీజనల్ వ్యాధులకు గురై తీవ్ర అవస్థలు పడుతున్నారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సుమారు పదిమంది నర్సింగ్ స్టాఫ్, ఆసుపత్రి నిర్వహణ సూపర్డెంట్‌గా, ఒక వైద్యునిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నర్సింగ్ స్టాప్, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్య సిబ్బంది తదితరులు.వైద్య సేవలు అందిస్తున్నారు. రోజుకు సుమారు 150కి పైగా ఓపి నమోదవుతుంది. వీరిలో ఎక్కువ శాతం టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, జలుబు దగ్గు వంటి రుగ్మతలతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో ఇన్ పేషెంట్లుగా జాయిన్ అవుతూ ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహించడం వలన కేవలం ఆరు బెడ్లపైన పేషెంట్లకు వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఒక్కొక్క బెడ్ పైన ఇద్దరూ, ముగ్గురు వ్యక్తులకు వైద్య సిబ్బంది ఇంజక్షన్లు ఫ్లూయిడ్స్ అందిస్తూ వైద్య సేవలు చేస్తున్నారు. జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు కిటికిట లాడుతున్నారు. సరిపడ బెడ్లు లేక, మౌలిక సౌకర్యాలు లేక, ప్రజలు ఇబ్బందులు పడుతున్న తీరు వర్ణాతీతంగా మారింది. సిబ్బంది కొరతతో పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ నిర్వహణలో ఉండవలసిన ప్రైవేట్ కాంట్రాక్ట్ ,తాత్కాలిక సిబ్బంది, ఆస్పత్రి రిజిస్టర్లలో రోగుల పేర్లు ఓపి నమోదు చేయటం, బీపీ చెక్ చేయటం వంటి పరిస్థితినెలకొంది .సిబ్బంది కొరతతో వారు ఏం చేస్తున్నారో. ఎలా చూస్తున్నారో ఏమీ తెలియని స్థితిలో జ్వరాల పీడితులు విలవిలలాడుతున్నారు.జిల్లా ఉన్నత స్థాయి అధి కారులు ఆస్పత్రి నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్లు, సిబ్బంది కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.




**ఒరాకిల్ స్టాక్ గతంలో ఎప్పుడూ లేనంతగా ఒక్కరోజులో ఏకంగా 40 శాతంపైగా పెరిగి రికార్డు నెలకొల్పింది. సెప్టెంబర్ 10న మార్కెట్ ప్రారంభమైనప్పటి నుంచి స్టాక్ క్రమంగా పెరుగుతూ 345.38 డాలర్లు(మునుపటి సెషన్‌తో పోలిస్తే 40 శాతంపైగా) పెరిగి ముగింపు సమయానికి 328.33(35.95 శాతం) డాలర్ల వద్ద స్థిరపడింది.ఒరాకిల్ ఇటీవల విడుదల చేసిన త్రైమాసిక ఫలితాలకు తోడు ఇతర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు, సంస్థ అనుసరిస్తున్న విధానాలు పెట్టుబడిదారులను ఆకర్షించాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి**

## వేగవంతమైన బుకింగ్స్ కోసం.. ఈడెన్ హోమ్‌స్టే వెబ్‌సైట్

**హైదరాబాద్,జనంసాక్షి:** హైదరాబాద్‌లో ప్రయాణించే దేశీయ, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు సులభమైన, వేగవంతమైన సౌకర్యవంతమైన బుకింగ్ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా.. ఈడెన్ హోమ్‌స్టే కంపెనీ ఆన్‌లైన్ బుకింగ్ వెబ్‌సైట్



ప్రారంభించింది. ఇది మొబైల్, టాబ్లెట్, డెస్క్‌టాప్‌లలో కూడా సమర్ధవంతంగా పనిచేస్తుంది. పర్యాటకులు ఈ వెబ్‌సైట్ ద్వారా గదుల లభ్యతతో పాటు, లేటెస్ట్ ఫోటోలను బ్రౌజ్ చేస్తూ.. వివరణాత్మక సమాచారం పొందవచ్చు. అంతే కాకుండా వేగంగా బుకింగ్స్ పూర్తి చేసుకోవచ్చు.

ముఖ్యమైన ఫీచర్లు..

రియల్-టైమ్ బుకింగ్ సిస్టమ్: తక్షణ ధృవీకరణ,మల్టీ-కరెన్సీ సపోర్ట్: విదేశీ అతిథుల కోసం స్పష్టమైన ధరల సమాచారం: దేశీయ & అంతర్జాతీయ అతిథుల కోసం..రివార్డ్ పాయింట్స్ సిస్టమ్: తదుపరి బుకింగ్లో ఉపయోగించుకోడానికి..గిఫ్ట్ కార్డ్స్: కొనుగోలు, రీడెంప్షన్ కోసం..ఇంటిగ్రేటెడ్ గూగుల్ మ్యాప్స్: సులభ నావిగేషన్ కోసం..ఆథెంటిక్ గెస్ట్ రివ్యూలు: సరైన నిర్ణయం తీసుకోవడానికి..256-బిట్ ఎన్‌క్రిప్షన్‌తో సెక్యూర్ పేమెంట్స్..మల్టీ-లాంగ్వేజ్ సపోర్ట్: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వినియోగదారుల కోసం

ప్రాపర్టీ ఓనర్లకు కొత్తఅవకాశాలు

హైదరాబాద్‌లో పాటు భారతదేశంలోని ఇతర నగరాల్లో కూడా స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా కంపెనీ ఈ వెబ్‌సైట్ తీర్చిదిద్దింది. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా హోస్ట్ తమ స్టేలను లిస్ట్ చేసుకోవచ్చు. దీని ద్వారా స్థానికంగా ఉపాధిఅవకాశాలు మెరుగుపడతాయి. దీని గురించి ఈడెన్ హోమ్‌స్టే ప్రతినిధి మాట్లాడుతూ.. స్టేలో లభించే సౌకర్యం, ఆత్మీయతలాగే బుకింగ్ అనుభవం కూడా సులభంగా, సౌకర్యవంతంగా ఉండాలని మేము కోరుకున్నాము. ఈ అప్‌గ్రేడ్ మా అతిథులందరికీ నాణ్యత, ఆత్మీయత, సౌలభ్యం అందించాలన్నదే ప్రధాన ఉద్దేశం అని అన్నారు.

# అద్భుతాల బనానా ఏఐ

- **ఇప్పుడంతా ఇదే ట్రెండ్!..**

**జనంసాక్షి:** టెక్నాలజీ రోజురోజుకి కొత్త పుంతలు తొక్కుతోంది. ఇందులో భాగంగానే గూగుల్ గత నెలలో జెమిని యాప్‌కు 'నానో బనానా' సంబంధించిన ఏఐ ఇమేజ్ నేర్ ఎడిటింగ్ టూల్‌ను విడుదల చేసింది.నానో బనానా లాంచ్ అయిన కొన్ని రోజుల్లోనే జెమిని యాప్ 10 మిలియన్ డౌన్‌లోడ్‌లను దాటిందని, ఈ యాప్ అధిక ప్రజాదరణ పొందిందని గూగుల్ వీపీ జోష్ వుడ్‌వార్డ్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు.ప్రస్తుతం నానో బనానా ట్రెండ్ సాగుతోంది. 3డీ బొమ్మలను సృష్టించడానికి ఇది చాలా ఉపయోగకరంగా మారింది. ఇప్పటి వరకు ఈ టూల్ 200 మిలియన్ల కంటే ఎక్కువ ఫోటోలను సృష్టించింది. వేగం, ఖచ్చితత్వంలో ఇది చాట్‌జీపీటీ, మిడ్‌జర్నీ వంటి ప్రత్యర్థులంటే ముందు ఉంది. దీంతో ఇది ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అవుతోంది. సినీతారలు, రాజకీయ నాయకులు, పెంపుడు జంతువులను సైతం ఈ ట్రెండింగ్ ఏఐను ఉపయోగించి అద్భుతంగా రూపొందించుకుంటున్నారు. ప్రస్తుతం నానో బనానా 5 ప్రాంప్ట్‌లలో అందుబాటులో ఉంది.

**ప్రాంప్ట్ 1:** వినియోగదారులు తమ ఫోటోను అప్‌లోడ్ చేసి, బొమ్మల పెట్టె లోపల తమ బొమ్మను రూపొందించమని జెమినిని అడగవచ్చు. ఇది ప్యాకేజింగ్, గ్రాఫిక్స్, స్టోర్-షెల్ఫ్ లుక్‌తో పూర్తి చేస్తుంది. ఈ విధానాన్ని చాలామంది ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ప్రాంప్ట్‌లలో ఇది ఒకటి. మిమ్మల్ని మీరు యాక్షన్ ఫిగర్‌గా మార్చుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.



**ప్రాంప్ట్ 2:** వేరే దశాబ్దంలో ఉన్నట్లు కూడా మిమ్మల్ని మీరు సృష్టించుకోవచ్చు. మీ ఫోటోను 1920ల ఫ్లాపర్, 1970ల డిస్కో డాన్సర్ లేదా 1990ల సిట్‌కామ్ పాత్రలో చూపించమని అడగవచ్చు. మీరు ఎంచుకున్న దశాబ్దానికి సరిపోయే విధంగా బట్టలు, హెయిర్‌స్టైల్స్ వంటివాటిని ఏఐ మారుస్తుంది.

**ప్రాంప్ట్ 3:** కొంతమంది తమను తాము ప్రసిద్ధ టీవీ షోలలో కనిపించేలా డిజైన్ చేసుకోవాలని ఆశపడతారు. బనానా ఏఐ ఇప్పుడు దీనిని సాధ్యం చేస్తుంది. మీరు కోరుకున్నట్లు ఏఐ మిమ్మల్ని మారుస్తుంది.

**ప్రాంప్ట్ 4:** జెమిని ఏఐ ఇప్పుడు మిమ్మల్ని ప్రముఖుల పక్కన ఉన్నట్లు కూడా చూపించగలదు. ఉదాహరణకు మోనాలిసా పక్కన నిలబడి ఉండటం, వాన్ గోహ్ స్టార్రి నైట్‌లో కనిపించడం లేదా డాలీ ది పెర్సిస్టెన్స్ ఆఫ్ మెమరీలో కలిసిపోవడం వంటివి ఉన్నాయి. మీకు నచ్చిన ప్రముఖుల పక్కన మిమ్మల్ని మీరు చూసుకోవడానికి ఇది అనుమతిస్తుంది.

**ప్రాంప్ట్ 5**

బనానా ఏఐ సాయంతో.. ప్రపంచంలోని ప్రముఖ ప్రదేశాల్లో ఉన్నట్లు కూడా రూపొందిందించుకోవచ్చు. ఐఫెల్ టవర్ నుంచి తాజ్ మహల్, హాలీవుడ్ సైన్ వరకు మీకు నచ్చిన ప్రసిద్ధ ప్రదేశంలో మీరు ఉన్నట్లు చూసుకోవడానికి ఇది అనుమతిస్తుంది. ఏఐ దీనికి లైటింగ్ ఇతర షేడ్స్ కూడా అందిస్తుంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.37 | ₹ 5.39 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,01,300 (22 క్యారెట్లు) | ₹ 1,10,509 (24 క్యారెట్లు) |
| --- | --- |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,40,000

**దేశీయంగా చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్‌ఎంఈ) తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించుకోవడానికి ఈ-కామర్స్ మాధ్యమం దన్నుగా నిలుస్తోంది. సుస్థిర, సమ్మిళిత అభివృద్ధికి దోహదకారిగా ఉంటోంది.కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం, దేశవ్యాప్తంగా వినియోగదారులకు నేరుగా చేరువ కావడానికి, వ్యాపార వృద్ధికి అమెజాన్‌లాంటి డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌ల రూపంలో చిన్న వ్యాపారాలకు కొత్తగా మరిన్ని అవకాశాలు లభిస్తున్నాయి.**

## ఉద్యోగంలో చేరిన రెండు రోజులకే.. జాబ్ ఊడింది

**జనంసాక్షి:** ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికీ చాలా ప్లాన్స్ ఉంటాయి. ఎక్కువ శాలరీ తెచ్చుకోవడానికి కంపెనీలను సైతం మారుస్తూ ఉంటారు. అలాంటి సమయంలో ఉద్యోగమే పోతే?, వాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పడం అసాధ్యమే. ఇలాంటి ఘటనే ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీని గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కంపెనీలో చేరిన రెండు రోజులకే ఉద్యోగం నుంచి తొలగించిన తమ బాధాకరమైన అనుభవాన్ని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో షేర్ చేశారు. తాను గుర్గావ్‌లోని ఒక చిన్న కంపెనీలో ఫైనాన్షియల్ అనలిస్ట్‌గా రెండు సంవత్సరాలు పనిచేసానని.. ఈ ఏడాది జూలైలో సాకేత్‌లోని ఫుడ్ బేస్డ్ కంపెనీలో చేరాను పేర్కొన్నాడు. ఉద్యోగంలో చేరిన రెండో రోజు.. ఆ కంపెనీ బాస్ మరిన్ని బాధ్యతలు చేపట్టగల మేనేజర్ చూస్తున్న కారణంగా.. నన్ను తొలగించారు. చేసేదేమీ లేక నేను ఆఫీసు నుంచి వెళ్ళిపోయాను.ఆ కంపెనీ నుంచి బయటకు వెళ్ళిపోయిన తరువాత ఉద్యోగం కోసం ఎదురు చూస్తూనే ఉన్నాను. కానీ ఎక్కడా ఉద్యోగం దొరకలేదని పేర్కొన్నారు. ఇది మానసికంగా నన్ను ఎంతగానో బాధిస్తోంది. నేను ఇప్పుడు నా మునుపటి కంపెనీకి కూడా వెళ్లలేకపోతున్నాను. ఎందుకంటే నా స్థానంలో కంపెనీ మరొకరిని నియమించుకుంది. ఇప్పుడు నాకు ఏమి చేయాలో తోచడం లేదని, నాకు ఎవరైనా సహాయం చేయగలరా అని అడిగారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ పోస్టుపై పలువురు నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. ఉద్యోగం నుంచి తొలగించాలంటే.. చట్టపరమైన పరిణామాలు ఉండాలి?, మిమ్మల్ని అన్యాయంగా తొలగించారు కాబట్టి.. మీరు న్యాయవాదిని సంప్రదించండి అని ఒకరు సలహా ఇచ్చారు. వేచి ఉండండి, తప్పకుండా మంచి ఉద్యోగం లభిస్తుందని మరొకరు అన్నారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తూ ఉండండి, ఇంటర్వ్యూలు విఫలమైనా బాధపడకండి అని ఇంకొకరు సలహా ఇచ్చారు.



# పెట్రోల్ లాబీ చాలా ధనికమైనది

- **రాజకీయంగా నన్ను టార్గెట్ చేయాలని చూస్తున్నారు**
- **ఇ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో విస్తృత ప్రచారంపై గడ్కరీ సంచలన వ్యాఖ్యలు**

**జనంసాక్షి:** ఇథనాల్ కలిపిన ఇ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో విస్తృత ప్రచారం నడుస్తోంది. ఈ వ్యవహారంపై స్పందిస్తూ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేశారు.రాజకీయంగా తనను లక్ష్యంగా చేసుకునే ఈ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారాయన. ఇ20ఫ్యూయల్ విషయంలో ఈ మధ్య సోషల్ మీడియాలో నెగెటివ్ ప్రచారం నడుస్తోంది. ఇ20 ఫ్యూయల్ వల్ల వాహనాల మైలేజ్ తగ్గుతుందని.. ఇంజిన్‌కు నష్టం కలుగుతుందని పోస్టులు కనిపిస్తున్నాయి. పాత వాహనాలకూ ఇది అనుకూలం కాదు అంటూ గడ్కరీ ఆలోచనను తప్పుబడుతూ విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రచారంపై భారత ఆటోమొబైల్ తయారీదారుల సంఘం ఇ20వార్షిక సమావేశంలో గడ్కరీ స్పందించారు. ఈ ప్రచారం వెనుక పెట్రోల్ లాబీ ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాతావరణానికి కలుగుతున్న హానిని తగ్గించడంలో ఇ20ఫ్యూయల్ కీలక పాత్ర పోషిస్తుంది. భారత ఆటోమొబైల్ పరిశోధనా సంస్థలు ఇ20ఫ్యూయల్‌ను సురక్షితమైన, సమర్థవంతమైనదిగా పేర్కొన్నాయి. మైలేజ్ తగ్గుదల అంటూ జరుగుతున్న ప్రచారాన్ని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. పైగా సుప్రీం కోర్టు కూడా ఈ20 ఫ్యూయల్‌పై దాఖలైన పిటీషన్‌ను తిరస్కరించింది..సోషల్ మీడియాలో నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునే ప్రచారం జరిగింది. అది చెల్లించిన ప్రచారం(పెయిడ్ క్యాంపెయిన్). అందుకే నేను దానికి ప్రాధాన్యం ఇవ్వను. పెట్రోల్ లాబీ చాలా ధనికం. అది ఎంతో శక్తివంతంగా ఉంది. వాళ్లే ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రోత్సహిస్తు ఉండొచ్చు అని అభిప్రాయపడ్డారాయన.ఇ20ఫ్యూయల్ అనేది 80 శాతం పెట్రోల్, 20 శాతం ఇథనాల్ మిశ్రమంతో తయారైన ఇంధనం. ఇథనాల్ అనేది.. జొన్న, బియ్యం, పంచదార వంటి వ్యవసాయ ఉత్పత్తుల నుంచి తయారవుతుంది. ఇది పర్యావరణ హితమైంది. దేశీయంగా తయారయ్యే, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే ప్రత్యామ్నాయ ఇంధనం. అందుకే గడ్కరీ దీనిని ప్రమోట్ చేస్తున్నారు. ఇ20ఫ్యూయల్ లక్ష్యం ఏంటంటే..



కార్బన్ ఉద్గారాలను తగ్గించడం. రూ. 22 లక్షల కోట్ల విలువైన ఫాసిల్ ఫ్యూయల్ దిగుమతులను తగ్గించడం అలాగే.. రైతులకు ఆదాయం పెంచడం అయితే.. గడ్కరీ ఓ క్లియర్ విజన్‌తో ముందుకు వెళ్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బయోఫ్యూయల్స్, ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజిన్ల ఆలోచనతో పాటు పాత వాహనాలను స్క్రాప్ చేయడం ద్వారా రేర్ ఎర్త్ మెటల్స్ పొందడం.. తద్వారా ఈ తరహా ఆలోచనలతో భారత ఆటో పరిశ్రమను ప్రపంచంలో చ1 స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఆయన పని చేస్తున్నారు.

## బాబోయ్.. ఎయిరిండియా విమానాల్లో ఉక్కపోత!

దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు. ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో.. రెండుగంటల పాటు ఎదురు చూడాల్సి వచ్చింది. అయితే ప్రయాణికులకు కలిగిన అంతరాయంపై ఎయిరిండియా ప్రకటన చేసినా..చేయకపోయినా.. అది ఏసీ వల్లే అనే విషయం ఇప్పుడు బయటకు వచ్చేసింది. బుధవారం రాత్రి ఢిల్లీ నుంచి సింగపూర్ వెళ్లాల్సిన విమానంలో ఏసీ పని చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.పీటీఐ కథనం ప్రకారం.. బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ రాత్రి 11గం. సమయంలో సింగపూర్‌కు బయల్దేరాల్సి ఉంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తిందని అనౌన్స్‌మెంట్ చేశారు. అయితే.. రెండు గంటలు గడిచినా మరమ్మత్తులు కాలేదు. ఆపై ఎలాంటి వివరణ ఇవ్వకుండా ప్రయాణికులను సిబ్బంది కిందకు దించేశారు. ఈ ఘటనపై ఎయిరిండియా ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే..సోషల్ మీడియాలో కొన్ని దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. ఏసీ పని చేయకపోవడంతో ప్యాసింజర్లు మ్యాగజైన్లు, న్యూస్‌పేపర్లతో విసురుకుంటున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఇదిలా ఉంటే.. ఎయిరిండియా విమానాల్లో ఈ తరహా ఘటనలు ఈ మధ్యకాలంలోనే చోటు చేసుకున్నాయి.

## ఫ్రిడ్జ్‌లో పసికందును పెట్టి నిద్రపోయిన తల్లి!

**జనంసాక్షి:** పోస్ట్‌పార్టమ్ సైకోసిస్ ప్రసవం తర్వాత కొందరు మహిళల్లో కనిపించే తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్య. ఇది చాలా అరుదైనది అయినప్పటికీ..తల్లి, బిడ్డకు.. ఒక్కోసారి ఇద్దరికీ ప్రమాదకరమైన పరిస్థితిగా మారొచ్చు. దీని బారినపడే ఓ తల్లి తన చంటిబిడ్డను ఫ్రిడ్జ్‌లో పెట్టి ఏం ఎరుగనట్లు నిద్రపోయింది.ఉత్తరప్రదేశ్ మొరాదాబాద్‌లో అదృష్టం కొద్దీ ఓ చంటిబిడ్డ ఫ్రిడ్జ్ నుంచి ప్రాణాలతో బయటపడింది. స్థానికంగా ఉండే 23 ఏళ్ల యువతి 15 రోజుల కిందట ఓ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే శుక్రవారం రాత్రి తన బిడ్డను ఫ్రిడ్జ్‌లో ఉంచి పడుకునిపోయింది. కాసేపటికి పిల్లాడి ఏడ్పు వినిపించడంతో అమ్మమ్మ అప్రమత్తమైంది. వెంటనే ఫ్రిడ్జి తెరిచి.. బిడ్డను తీసుకుని ఆస్పత్రికి పరిగెత్తింది. పరీక్షించిన వైద్యులు.. బిడ్డ ఆరోగ్యంగానే ఉన్నట్లు తేల్చారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎందుకలా చేశావ్? అని అడిగితే.. బిడ్డ పడుకోవట్లేదని అలా చేశానని ఆమె అమాయకంగా బదులిచ్చింది!!. సాధారణంగా ప్రసవానంతర మాంద్యం కంటే ఇది పోస్ట్‌పార్టమ్ సైకోసిస్ తీవ్రమైంది. లేనివాటిని చూడడం, వినడం మానసిక కల్లోలం అంటే ఉన్నట్లుండి డిప్రెషన్‌లోకి వెళ్లిపోవడం, తీవ్రమైన గందరగోళం, అనుమానాలు(పారనోయా), నిద్రలేమి, తనకు తాను హాని చేసుకునే ప్రయత్నం.. చివరకు.. బిడ్డకు హాని కలిగించే ఆలోచనలూ కలగొచ్చు.ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిలు వేగంగా తగ్గడం(హార్మోన్ల మార్పులు), బైపోలార్ డిజార్డర్, స్కిజోఫ్రెనియా (జన్యు ప్రభావం) శారీరకంగా.. భావోద్వేగంగా అలసిపోవడం, ఇలాంటి సమయంలో కుటుంబ సభ్యుల నుంచి కూడా మద్దతు లేకపోవడంతో ఈ మానసిక సమస్యకు గురయ్యే చాన్స్ ఉంది. మొదటిసారి తల్లి అవడం, గతంలో ఇలాంటి సమస్యలు ఉండడం, తీవ్రమైన ఒత్తిడి, నిద్రలేమి కూడా ఈ పరిస్థితికి దారి తీసే అవకాశం లేకపోలేదు.మొరాదాబాద్ ఘటనలో మహిళకు పోస్ట్‌పార్టమ్ సైకోసిస్ మానసిక సమస్య ఉందని వైద్యులు చెబుతున్నారు తెలిపారు. డాక్టర్ మేఘనా గుప్తా ఈ ఘటనపై మాట్లాడుతూ.. ఇలాంటి మానసిక సమస్యలు చాలా అరుదుగా కనిపిస్తాయి. కానీ అవి తీవ్రమైనవి. మహిళలు ప్రసవం తర్వాత భావోద్వేగంగా అస్థిరంగా ఉండే అవకాశం ఉంది. కుటుంబం నుంచి మద్దతు లేకపోతే, ఈ పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారతాయి అని అంటున్నారామె.ఇదిలా ఉంటే.. ఆమె కుటుంబ సభ్యులు మాత్రం "చెడు శక్తుల ప్రభావం"తోనే ఆమె అలా చేసి ఉండొచ్చని భావించి తొలుత సంప్రదాయ పద్ధతులను ఆశ్రయించారు. ఫలితం లేకపోవడంతో.. చివరకు వైద్యులను సంప్రదించారు. ప్రస్తుతం ఆమె కౌన్సెలింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకోవైపు.. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## పాట్నాలో ఆర్జేడీ నేత దారుణ హత్య

**జనంసాక్షి:** పట్నాలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నేత దారుణ హత్య గురయ్యారు. రాజ్‌కుమార్ రాయ్‌ను దుండగులు కాల్చి చంపారు. బుధవారం రాత్రి పాట్నాలోని చిత్రగుప్త్ ప్రాంతంలోని మున్నాచక్ వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు కాల్చి చంపారు.ఎన్నికల వేళ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రాజ్‌కుమార్ రాయ్.. రాఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారని సమాచారం.భూ వివాదమే ఈ హత్యకు ప్రధాన కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. రాయ్ భూమి కొనుగోలు, అమ్మకాల్లో వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనేవారని పోలీసులు తెలిపారు. ఘటన స్థలంలో ఆరు బుల్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.




# ఆ అహంకారం వల్లే..

- **బైడెన్‌పై పొలిటికల్ బాంబ్ పేల్చిన కమలా హారిస్**

అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అక్కడ రాజకీయాల్లో సంచలనాలకు నెలవుగా మారబోతున్నారా?. సొంత పార్టీ, మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలే అందుకు కారణం.అవివేకం, అహంకార ధోరణులతోనే డెమొక్రటిక్ పార్టీ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి పాలైందంటూ తన ఆత్మకథలో రాజకీయ బాంబుల్నే పేల్చారామె.తన ఆత్మకథ '107 డేస్'లో కమలా హారిస్ రాసుకొచ్చిన విషయాలు ఇలా ఉన్నాయ్.. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన మళ్లీ పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయం అత్యంత బాధ్యతారహితం. గత ఎన్నికల్లో పార్టీ ఓటమికి బైడెన్ అహంకారం, లెక్కలేనితనమే కారణమని ఆరోపించారామె. "ఇది క్షమాశీలతా? లేక అవివేకమా? ఇప్పుడు చూస్తే, అది అవివేకమే అని స్పష్టమవుతోంది. ఇది ఒక వ్యక్తి అహం, ఆత్మకాంక్ష ఆధారంగా తీసుకునే నిర్ణయం కాదు. దేశ భద్రత, ప్రజల భవిష్యత్తు పరిగణనలోకి తీసుకుని తీసుకోవాల్సిన నిర్ణయం అని రాసుకొచ్చారామె.

2024 జులైలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల డిబేట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత బైడెన్ రేసు నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్ బరిలోకి దిగి రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే.. అధికారంలో ఉన్నప్పుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్ తీసుకున్న వ్యక్తిగత నిర్ణయాన్ని ఒక మంత్రంలా పాటించామని, అది అవివేకమని అంటున్నారామె.పార్టీలో తీవ్ర చర్చ జరిగిన తర్వాతే బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారని, ఆ తర్వాతే తన పేరును ప్రతిపాదించారని హారిస్ తెలిపారు. కానీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని వ్యాఖ్యానించారు. బైడెన్ జ్ఞానం ఉన్న వ్యక్తి అని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఆయనకు ఉందని అన్నారామె. అయితే.. వయసు రిత్యా ఆయన ఇబ్బందులకు గురయ్యారని, ఈ క్రమంలోనే అధ్యక్ష డిబేట్‌లోనూ ఆయన విఫలమయ్యారని అన్నారామె. అయితే నాడు పోటీ నుంచి తప్పుకోమని బైడెన్‌కు సలహా ఇచ్చే పరిస్థితుల్లో అప్పుడు తాను లేనని.. ఒకవేళ తాను ఆ సలహా ఇచ్చి ఉంటే అది తన స్వార్థం కోసమే అని, అధికార దాహంతోనే అలా చెప్పానని ఆయన భావించేవారని చెప్పుకొచ్చారు. అలాగే..ఉపాధ్యక్షురాలిగా ఉన్నంత కాలం వైట్ హౌస్‌తో తన సంబంధాలు అంతంతమాత్రంగానే ఉండేవని మరో బాంబ్ పేల్చారామె. బైడెన్ స్టాఫ్ తనను పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. ఆయన సన్నిహితులు ఎన్నికల ప్రచార



సమయంలో తన ప్రాధాన్యాన్ని తగ్గించే ప్రయత్నం చేశారని కమలా హారిస్ ఆరోపించారు. అమెరికా మెక్సికో సరిహద్దు విషయంలో తాను పని చేసినప్పుడు తనకు వ్యతిరేకంగా "%ఎశీతీసవతీ ఎఞతీ%" క్యాంపెయిన్ నడిచిందని.. ఆ సమయంలో వైట్‌హౌజ్ కమ్యూనికేషన్ టీం తనకు ఏమాత్రం సహాయం చేయలేదని అన్నారామె. ఎన్నికల ప్రచారాల్లో, గాజా విషయంలోనూ తన ప్రసంగాలు బాగా వైరల్ అయిన సందర్భంలో.. అధ్యక్ష భవనంలో కీలకమైన వెస్ట్ వింగ్ అసంతృప్తి వ్యక్తం చేసిందంటూ సంచలన విషయాలే చెప్పుకొచ్చారు.ఇదిలా ఉంటే.. 107 %ఝఎం% పుస్తకంను సెప్టెంబర్ 23న సైమన్ అండ్ షూస్టర్ సంస్థ పబ్లిష్ చేసింది. ఇందులో అధ్యక్ష అభ్యర్థిత్వ ప్రయాణం, బైడెన్‌తో సంబంధం, వైట్ హౌస్ లోపల జరిగిన రాజకీయ పరిణామాలు ప్రస్తావించినట్లు

## నేడు ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు.. హాజరుకానున్న మోడీ తదితరులు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉప రాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్‌ఎస్, బీజేడీ, ఎస్‌ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి.

# 13న జాతీయ లోక్ అదాలత్

- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది
- రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే.. : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**గోదావరిఖని, జనంసాక్షి:** రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**బోధన్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** బోధన్ పట్టణంలోని 36 వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గురువారం నిజామాబాద్ జిల్లా అదనప కలెక్టర్ అంకిత్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి పరిశీలించారు. ఈ మేరకు వార్డులో ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన వాటికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వివిధ దశలలో ఉన్న ఇండ్లకు ప్రభుత్వం అందించే డబ్బులను వెంటనే చెల్లించాలని, నిర్మాణం పూర్తికాని ఇళ్లను సైతం వెంటనే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే వార్డులో అధికారులు ఏ మేరకు పన్నులను వసూలు చేస్తున్నారో ఆరా తీశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏఈ, సిబ్బంది ఉన్నారు.

# పాడుబడ్డ బంగ్లాలుగా తరగతి గదులు

## శిథిలావస్థలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ

### అపరిశుభ్రంగా ప్రాంగణం.. బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు






**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన మహబూబ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ బాలికల కాలేజీ ఇప్పుడు ప్రమాదపు అంచున ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కాలేజీలో సుమారు 2200 మంది విద్యార్థినిలు చదువు తున్నారు. సరిపడ క్లాస్ రూమ్‌లు కూడా లేవు. ఉన్న పాత బిల్డింగ్ కాస్త శిథిలావస్థకు చేరింది. విద్యార్థుల తరగతి గదులంతా పాడు బడ్డ బంగ్లాలను తలపిస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు గోడలన్ని తేమగా మారి నీటి చెమ్మ క్లాస్ రూముల్లోకి చేరుతోంది. వర్షాలతో సంబంధం లేకుండా గోడలతో పాటు పైకప్పు పెచ్చులూ డుతున్నాయి. దీనికి తోడు అధికారుల నిర్లక్ష్యం కారణం గా గోడలపై పిచ్చిచెట్లు మొలకెత్తి గోడలకు పగుళ్లొస్తున్నాయి. సీజన్ ప్రారంభం కాగానే విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు. కాలేజీ ప్రాంగణమంతా పిచ్చిమొక్కలతో నిండి అపరిశుభ్రతకు నిలయంగా మారింది.

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నాడు. ఒక వైపు ట్రిపుల్ ఐటీ, మరోవైపు ఇంజనీరింగ్ కాలేజీ వంటి ఉన్నత విద్య సౌకర్యాలను స్థానికంగానే ఏర్పాటు చేస్తున్నారు. కానీ మహబూబ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుండటంపై విద్యా ర్థులు, తల్లిదండ్రులు ఆగ్రహిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలికల జూనియర్ కళాశాల 22 క్లాస్ రూమ్ నిర్మాణాలకు సంబంధించి అనుమతులిచ్చినప్పటికీ నిర్మాణా లు కొనసాగడం లేదు. త్వరలోనే ఈ 22 గదులకు సంబంధించి నిర్మాణాలను చేపట్టనున్నట్లు ప్రకటనలు వెలువడుతున్నా.. ప్రస్తుతం చదువు తున్న విద్యార్థులు మాత్రం తీవ్రమైన ఇబ్బందులు తప్పడం లేదు.





# రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి





- వడగళ్ల వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యానికి నష్ట పరిహార చెక్కులు పంపిణీ
- రైతుల అభివృద్ధికి మార్కెట్ కమిటీ నిధుల వినియోగం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరై, మార్కెట్‌కు సంబంధించిన అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో చర్చించారు. ఇటీవల వడగళ్ల వర్షం కారణంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రైతుల ధాన్యం కొట్టుకుపోయిన సందర్భంలో, నష్టపోయిన రైతులైన చుంచు మల్లయ్యకు రూ.14,710, సారయ్యకు రూ.19,635, రాములుకు రూ.6,705 నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి మార్కెట్ పరిధిలో రైతులకు యూరియా సరఫరా, మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించామని, రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వర్షాకాలంలో వడగళ్ల వర్షంతో ధాన్యం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చినట్లు, ఆ హామీ ప్రకారం మార్కెట్ చైర్మన్, మేనేజర్ ప్రవీణ్ సూచనల మేరకు ప్రభుత్వానికి నివేదిక అందించి, తెలంగాణలో మొదటిసారిగా నష్టపరిహార చెక్కులను రైతులకు అందజేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని, రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్నికల హామీల మేరకు వడ్లను దిగుమతి చేసి, 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను వడ్ల కటింగ్ పేరుతో 5 నుంచి 20 కిలోల వరకు దోచుకున్నదని, వడగళ్ల వర్షం వల్ల నష్టపోయినప్పుడు సగం సగం మాట్లాడుకునే పరిస్థితి ఉండేదని విమర్శించారు. నియోజకవర్గంలో యూరియా కొరత లేదని, 1300 నుంచి 1400 మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వ చేశామని, కొందరు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రతి రైతు పంటకు రెండు లేదా మూడు సార్లు యూరియా వేసుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టిన విధానాలను రైతులే బయటపెడతారని, మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామంలో రైతులు ఈ విషయాలను చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ సంఘం ఖాతాలోని దాదాపు మూడు కోట్ల రూపాయలను రైతుల సంక్షేమం కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడుతుంటే ఆరోపణలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లరెడ్డి, డీఎల్ఎం ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్




**సైదాపూర్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** సైదాపూర్ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆకునూరు గ్రామంలోని కేజీబీవి పాఠశాలలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డార్మిటరీ హాల్, భవన మరమ్మతులు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌లను పంపిణీ చేశారు. వేంకటేశ్వర్లపల్లిలో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. బూడిదపల్లిలో 5 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్, 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అక్కడ కూడా మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌లు పంపిణీ చేశారు. ఎక్లాస్‌పూర్‌లో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌లు అందజేశారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు, అంగన్వాడీ, పంచాయతీ భవనాల నిర్మాణంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంక్‌లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అందుకే ప్రతి హోటల్‌లో స్టీల్ సామగ్రి ఉపయోగించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా పాలనలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వివరించారు. యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉందని, తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రమంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, యూరియా సమస్య త్వరలో పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, లక్ష్మీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరులకు జోహార్లు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలోలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## యూరియా కోసం ప్రధాన రహదారిపై ధర్నా



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పరిధిలోని కామారెడ్డి – సిరిసిల్ల ప్రధాన రహదారిపై తిమ్మాపూర్ గ్రామ రైతులు యూరియా పంపిణి చేయాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అందె సుభాష్ మాట్లాడుతూ రైతులు యూరియా దొరుకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందరితో కలిసి బిఆర్ఎస్ నాయకులము రైతులకు మద్దతు తెలిపి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు. రైతులందరు అన్నోమో రామచంద్ర అంటూ మెరపెట్టుకుంటున్న పరిస్థితి కనపడుతుందన్నారు. నాటు వేసి రెండు నెలలు అయిన ఇప్పటి వరకు కూడా యూరియా చల్లని రైతులు కన్నీటి గాద కారుస్తున్న సందర్భం కనపడుతుందన్నారు. రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడిన దాఖలాలు లేవన్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక దొడ్డిదారిన అబద్ధపు మాటలతోటి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఇచ్చిన మాట ఏ ఒక్కటి కూడా నిలబెట్టుకోలేక ఏ రంగాన్ని కూడా సంతృప్తి పరచకుండా రైతంగానికి పెద్ద దెబ్బ తీసుకువచ్చారన్నారు. యూరియా ఇవ్వాలని అడిగితే కేంద్రంపై నెట్టివేయడం జరుగుతుందన్నారు. జూన్, జూలై నెలలో కేంద్రానికి రైతులకు సరిపడా యూరియా కోసం ఆర్డర్ పంపితే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇప్పటికైన రైతుల యొక్క బాధను గమనించి యారియాను తెప్పించి సరఫర చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

# అధ్యాపకుడిగా జిల్లా కలెక్టర్

### మల్లాపూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల (మినీ గురుకుల) పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**మల్లాపూర్ సెప్టెంబర్ 11,(జనం సాక్షి) :** పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కేందంలోని గిరిజన పాఠశాలను సందర్శించిన కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది. కలెక్టర్ వెంట మెట్టుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### బోధన్ ఎస్బిఐ బ్యాంకులో రూ 5 లక్షల చోరీ

**బోధన్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** బోధన్ పట్టణం ఎస్బిఐ బ్యాంకులో ఐదు లక్షల రూపాయలు చోరీ అయినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ గురువారం స్పష్టం చేశారు. ఎస్బిఐ శాఖ నుండి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఈ చోరీకి పాల్పడినట్లు ఆయన అన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేసి త్వరలో నిందితులను పట్టుకుంటామని పట్టణ సీఐ వెంకటనారాయణ వివరించారు. అయితే బ్యాంకు అధికారులు బ్యాంకుకు వచ్చిన వ్యక్తులను ముందుగానే తనిఖీలు నిర్వహించడంతో పాటు అనుమాన వ్యక్తుల కదలికలను గమనించాలని పట్టణ సీఐ వెంకటనారాయణ కోరారు.



## నూతన గ్రామపంచాయతీని ప్రారంభించిన జువ్వడి నర్సింగరావు

**మల్లాపూర్,(జనంసాక్షి):** మండలంలోని సిరిపురం గ్రామంలో నూతన పంచాయతీ భవన ప్రారంభోత్సవంను కోరుట్ల నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువాడి నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జువ్వాడ రావు చేతుల. సీఎంఆర్ చెక్కులు 17. మంది(6.42) లబ్ధిదారులకు ఆరు లక్షల 42 వేల రూపాయలు మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో కిచెన్ షెడ్ (ఐదు లక్షలు) ప్రైమరీ స్కూల్లో నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ సేల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీపీ బద్దము నర్సారెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,ఏం సి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్ పెంట శ్రీనివాస్ నాగార్జున రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి గడ్డం లక్పతి రెడ్డి బద్ధం శేఖర్ రెడ్డి కోట సత్యం తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## తొండుపల్లి మల్లేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్11 (జనం సాక్షి) :** రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సి మోర్చా మాజీ అధ్యక్షులు ప్రస్తుత బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు తొండుపల్లి మల్లేష్ దశదిన కర్మ రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై తొండుపల్లి మల్లేష్ పార్టీ కి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఎల్లవేళలా ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉండి ఆదుకుంటామని చెప్పి కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా అందించిన డబ్బు మొత్తం రూ. 79 వేలు గా కుటుంబ సబ్యులకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎన్. మల్లారెడ్డి, ఎం. కొమురయ్య, జె. రవి బి. ప్రతాప్, బి.రమేష్, కోరని సదానందం మల్లేష్ యాదవ్, సందీప్ ముదిరాజ్, బండారి బాల కృష్ణ, ఇ. వేణుగోపాల్, భాస్కర్ జ్ఞానేశ్వర్, రఘువరెడ్డి, రవి, కిరణ్ స్వామి పెంటయ్య, యాదగిరి, వనిత రెడ్డి, సరితా రెడ్డి పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినంగా శిక్షిస్తాం

**రాజేంద్రనగర్, (జనంసాక్షి) :** జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థు లు ర్యాగింగ్ చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తే కఠినంగా శిక్షిస్తామని, ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని నార్సింగ్ ఇన్స్పెక్టర్ జి. హరికృష్ణ రెడ్డి హెచ్చరించారు. గురువారం గండిపేట సిబిఐటి కళాశాల నందు యాంటి ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ ఇతరులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిఐటి కళాశాల మేనేజ్మెంట్ లింగారెడ్డి , శ్రీధర్ , సెక్టార్ ఎస్ఐ. మురళీధర్ పాల్గొన్నారు.



# కార్యదర్శుల బదిలీలు.. రైతులకు యూరియా కష్టాలు

## మాకు సంబంధం లేదంటున్న డిసిఓ కార్యాలయం

**అర్హత లేని వారికి పదోన్నతులు ఏమిటని ప్రశ్నిస్తున్న రైతన్నలు**

**పొంతన లేని సమాధానమిచ్చిన డిసిసిబి సీఈవో**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిస్టిక్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొనసాగే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కార్యదర్శుల బదిలీల ప్రక్రియ, ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. హరిబరిగా కార్యదర్శుల బదిలీల ప్రక్రియను మొదలుపెట్టిన, కార్యరూపం దాల్చడంలో కార్యదర్శులు ససేమీరా అంటున్నారు. అర్హత లేనివారికి కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించి పీఏసీఎస్‌లకు పంపించారని, రైతుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకపక్క యూరియా అందక రైతులు తలలు బాదుకుంటుంటే.. మరోపక్క వీళ్ళు బదిలీలను చేపట్టడం విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.

రైతులు వరి సాగు మొదలుపెట్టి రెండు నెలలు దాటినా వారికి నేటి వరకు యూరియా అందలేదు. రోజుల తరబడి సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వ్యవసాయ పనులను సైతం పక్కనపెట్టి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. ఇదిలా ఉండగా.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కార్యదర్శులను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు అప్రస్వామ్యబద్ధంగా ఉన్నాయని, కార్యదర్శులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ బదిలీ ఉత్తర్వులను వారు తిరస్కరించారు.

కొసమెరుపు ఏంటంటే కార్యదర్శిల బదిలీలు ఏ ఒక్క అధికారి దగ్గర సరైన సమాచారం లేకపోవడం విడ్డూరంగా ఉంది. ఉమ్మడి జిల్లాలో ఉన్నత బాధ్యతలో పనిచేస్తున్న కార్యనిర్వాహణాధికారిని, కార్యదర్శులకు బదిలీల ఉత్తర్వులు ఇచ్చారని, వారు రిలీవ్ కాకుంటే తదుపరి చర్య ఏమిటని ప్రశ్నిస్తే.. వెళ్లి వారినే అడగాలని దురుసుగా సమాధానం ఇచ్చారు. అహంకారపూరిత ధోరణితో సమాధానం ఇవ్వడం సరికాదని రైతులు విమర్శిస్తున్నారు. తన దగ్గర ఉన్న సమాచారాన్ని ఎల్లవేళలా అడిగిన వారికి చేరవేసేది పోయి మీరేంటన్నట్లు ప్రవర్తిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రమేష్ బాబు వివరణ కోరగా.. ఈ బదిలీల ప్రక్రియలో తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. వనపర్తి డిసిసిబి బ్యాంకు మేనేజర్ సత్య ప్రకాష్ రెడ్డి సైతం.. డిసిసిబి మహబూబ్‌నగర్ వారి ఉత్తర్వుల మేరకు బదిలీల పత్రాలను పిఏసీఎస్‌లకు



పంపానని తెలిపారు. మిగతా సమాచారం తనకు తెలియదని ఈ విషయమై ఉమ్మడి జిల్లా డిసిసిబి వారిని సంప్రదించాలని సూచించారు. కార్యదర్శుల బదిలీలపై డిసిసి బీసీఈఓ పురుషోత్తం రావును ఫోన్ ద్వారా వివరణ కోరగా బదిలీల ఉత్తర్వులు జారీ చేశామని, రిలీవ్‌లకు సంబంధించిన సమాచారం లేదని చెప్పడం గమనార్హం.

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) :మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్ధంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మికి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ.. మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు.

తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘాల గుర్తింపు పునరుద్ధరించడం హర్షణీయం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :**



తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. ఎం.ఎస్. నెంబర్. 185 ద్వారా 2025 సెప్టెంబర్ 8న సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను పునః సంస్థాపించడం చారిత్రాత్మక నిర్ణయమని కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఈ కౌన్సిల్ ద్వారా ఉద్యోగుల, అధికారుల మధ్య నేరుగా చర్చలు జరిగి, ఉద్యోగుల సమస్యలు, క్రమశిక్షణ చర్యలు, విధి విధానాలు, జాబ్ చార్ట్, పని ఒత్తిడి వంటి అంశాలు ప్రభుత్వ దృష్టికి సమగ్రంగా చేరతా యని ఆయన పేర్కొన్నారు. ఇంతకాలం జైంట్ స్టాప్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడం వల్ల ఉద్యోగుల కష్టాలు ప్రభుత్వానికి నేరుగా చేరలేదని, ఉద్యోగుల అనుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గానికి, తెలంగాణ ప్రభుత్వానికి, ఎన్జీవోల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విజయాన్ని సాధించడంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్, ముజీబ్ ల కృషి ప్రశంసనీయమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నాయకులు మడిపల్లి కాళీ చరణ్, డాక్టర్ అరవింద్ రెడ్డి, సంఘము లక్ష్మణరావు, నాలుగో తరగతి కోటా రామస్వామి, శంకర్, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కామారెడ్డి బహిరంగ సభను సక్సెస్ చేయాలి

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) :**



విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు... బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని, అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని... పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. దాంతోపాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసిల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని సమావేశంలో మంత్రులంతా సమిష్టిగా అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సాధించామని వివరించారు. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవలంభించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు

# బ్యాంకులు చేతివృత్తిదారులకీ లోన్లు ఇవ్వాలి

- క్రెడినోవా ఫిన్ టెక్ ఆఫీసును ప్రారంభించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, పాల్వాయి హరీష్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**
పేద ప్రజలకు, చిన్న వ్యాపారులతో పాటు వృత్తిదారులకు బ్యాంకులు ఉదారంగా విరివిగా లోన్లు ఇవ్వాలని తెలంగాణ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. లోన్ల మంజూరీలో సామాన్యులు, వృత్తిదారులను బ్యాంకులు ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. విద్యా, వ్యవసాయ రుణాలతో పాటు చేతి వృత్తుల వారికి, చిన్న వ్యాపారస్తులకు, మహిళలకు ఎక్కువ రుణాలు ఇవ్వడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అన్ని రంగాల ఉత్పాదకతలో దేశం స్వయం సమృద్ధి సాధిస్తుందని అభిప్రాయ పడ్డారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. గురువారం హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఔత్సాహిక వ్యాపారవేత్తలు పిట్టల కిరణ్, బొమ్మ శరత్ గౌడ్ స్థాపించిన క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ కార్యాలయాన్ని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాల వల్ల దేశంలో బ్యాంకింగ్ సేవలు విస్తృతమయ్యాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు సైతం బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. చేతి వృత్తుల వారికి, స్వయం ఉపాధి చేసుకునేవారికి, చిన్న వ్యాపారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ఆయా పథకాల ద్వారా వడ్డీ రాయితీలు కూడా అందిస్తున్నదని వివరించారు. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా వంటి వాటి కింద ఏర్పాటు చేస్తున్న




పరిశ్రమలకు లక్షల కోట్ల రూపాయల లోన్లు ఇస్తూ... దేశీయంగా పారిశ్రామిక ఉత్పాదకతను పెంచడంతో పాటు యువతకు ఉద్యోగావకాశాలకు కల్పిస్తున్నదని చెప్పారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంచి బ్యాంకింగ్ వ్యవస్థను వారికి చేరువ చేయడానికి మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా మహిళలు వ్యాపారాలు చేసుకోడానికి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని తెలిపారు. ప్రజలకు రుణాల పంపిణీపై శిక్షణ ఇచ్చి గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడాన్ని క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ లక్ష్యంగా పెట్టుకోవడం సంతోషకరమని ఈటల రాజేందర్ అన్నారు. కొత్తగా వ్యాపారాలు చేసుకునే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా రుణాలు మంజూరు చేయించేందుకు క్రెడినోవా సంస్థ పని చేయాలని సూచించారు. యువతకు ఆర్థిక సాధికారత కల్పించడానికి తోడ్పాలని తెలిపారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్ కొరకు నేడే లాస్ట్ డేట్

**నాగిరెడ్డిపేట:** ఓపెన్ ఇంటర్ ఓపెన్ టెన్త్ చదవాలనుకునే విద్యార్థులకు నేడే సెప్టెంబర్ 12 లాస్ట్ డేట్ అని ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారులు తెలిపారు. చదువును మధ్యలో మానేసిన ఆసక్తిగల విద్యార్థులు ఐకెపి అధికారులను కలిసి ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ పొందవచ్చని ఐకెపి అధికారులు తెలిపారు.



## కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా కూడలి వద్ద గల కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటు చేయించాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి పెద్దపల్లి ఎమ్మెల్యేకు గురువారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 1072 లో జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతులను ఇప్పించాలని శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావును కోరారు. అలాగే వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. త్వరలోనే అనుమతులు పొంది జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేస్తామని సన్నీ, రవి తెలిపారు.



## ట్రాక్టర్ బోల్తా - ఇద్దరు పంచాయతీ కార్మికుల మృతి

**బోధన్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం బిక్నెల్లి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్‌గా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు గ్రామపంచాయతీ వర్కర్లు సిద్దాపూర్ వద్ద జరిగిన ట్రాక్టర్ బోల్తాలో అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, బిక్నెల్లి గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్‌గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ, యాదు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు ఇటీవల భారీ వర్షాలకు విరిగిన విద్యుత్ స్తంభాలను తిరిగి కొత్తవి ఏర్పాటు చేసేందుకు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆదేశాల మేరకు గ్రామపం చాయతీ ట్రాక్టర్‌లో రాంపూర్ గ్రామ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ స్తంభాలను గ్రామానికి తీసుకెళ్లారు. అయితే మార్గ మధ్యంలో సిద్దాపూర్ గ్రామం వద్ద ట్రాక్టర్ ఒక్క సారిగా అదుపు తప్పడంతో బోల్తా కొట్టింది. దాంతో బాలాజీ (35), యాదు (30)లు అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు బోధన్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




# పట్టణం వైపే పంతుళ్లు ఖాళీ అవుతున్న పల్లెలు

*చెరుకుపల్లి నుండి గండిపేట వయా కొందుర్గ్.. ఇది ఆర్టీసీ బస్సు ప్రయాణించే ప్రయాణం కాదు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు ఇచ్చిన డిప్యూటేషన్లు..! రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామంలో మొత్తం 46 మంది విద్యార్థులు చదువును కొనసాగిస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు శివారెడ్డి, సుష్మ పనిచేసేవారు. ఇక్కడి నుండి సుష్మ అనే ఉపాధ్యాయురాలిని గండిపేట మండలానికి డిప్యూటేషన్ ఇచ్చారు. ఇదే చెరుకుపల్లి పాఠశాలకు మాత్రం కొందుర్గ్ (బాయ్స్) స్కూల్ నుండి మరొకరిని డిప్యూటేషన్ మీద పంపారు. ఇలా విద్యాశాఖ అధికారుల పనితీరుతో ఒక స్కూల్ నుండి డిప్యూటేషన్ ద్వారా మరో స్కూల్‌కు తిరుగుతున్నారు.*

- డిప్యూటేషన్ల పేరుతో గిరగిరా తిప్పుతున్న అధికారులు
- పట్టణాల్లో విధులు.. గ్రామీణ ప్రాంతాల్లో జీతాలు
- ఆయా సబ్జెక్టులు చెప్పేవారు లేక నష్టపోతున్న విద్యార్థులు
- అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని గ్రామస్తుల ఆందోళనలూ, ధర్నాలు
- ఉన్నతస్థాయి విద్యాధికారుల ఒత్తిడితో తలలు పట్టుకుంటున్న ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు

## ఈ స్కూల్ నుండి అటు.. అటునుంచి ఇటు..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**
మండలంలోని అగిర్యాల గ్రామ పాఠశాల నుండి ఎస్జిటి ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డిని ఓ కార్యాలయంలో వయోజన విద్య పని నిమిత్త వాడుకోవడంతో ఇక్కడ పాఠశాల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతున్నది. ముట్పూర్ పాఠశాల నుండి శ్రావణి లక్ష్మీదేవిపల్లి గ్రామం నుండి హాతిరామ్‌ను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పట్టణ ప్రాంతలకు డిప్యూటేషన్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లాకు చిట్టచివరి మండలమైన చౌదర్ గూడా మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 390 మంది విద్యార్థులు ఉన్నారు. తెలుగు రెండు పోస్టులు ఉండగా శైలజా అనే ఉపాధ్యాయురాలిని చౌదర్ గూడా నుండి వనస్థలిపురంకు పంపారు. ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు లావణ్య వనస్థలిపురం వెళ్లగా.. శ్రీనివాస్ అనే ఇంగ్లీషు ఉపాధ్యాయుడు చౌదర్‌గూడా మండలానికి వచ్చాడు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఎవ్వరు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చౌదర్‌గూడా మండల జిల్లా ఉన్నత పాఠశాల నుండి పీఈటి శిరీషను ఇక్కడి నుండి ఆరుట్ల పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారు. ఇదే మండల పరిధిలోని రావిర్యాల గ్రామ



ప్రాథమికోన్నత పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ మంజుభార్గవిని కూడా డిప్యూటేషన్ పంపారు.

ఇక ఫరూక్‌నగర్ మండలంలోని వెల్జర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఇద్దరూ శైలజా మన్సూరాబాద్, ప్రవీణా కర్మన్‌ఘట్ వెళ్లడంతో ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు సబ్జెక్ట్ చెప్పేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఫరూక్‌నగర్ మండలంలోని కందివనం రంగసముద్రం నుండి ఇద్దరు టీచర్లు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఈ పాఠశా లలో కూడా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నందిగామ మండలం మామిడిపల్లి, మేకగూడా పాఠశాలల నుండి డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇక్కడ కూడా విద్యార్థులు సబ్జెక్టులు చెప్పేటోళ్లు లేక నష్టపోతున్నారు. కేశంపేట, కొత్తూరు మండలాల నుండి గతంలో కొంతమంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ప్రస్తుతం ఆ డిప్యూటేషన్లు అలాగే కొనసాగడంతో గ్రామీణ గిరిజన ప్రాంతాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడే ఉపాధ్యాయులు లేక చదువు నష్టపోతున్నారు. జీతాలు మాత్రం గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నట్టు తీసుకొని, కొందరు పట్టణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తు న్నారు. రాజకీయ పైరవీలతోనే ఈ అక్రమ డిప్యూటేషన్లు కొనసాగుతు న్నాయనే విమర్శలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. వారి అక్రమ డిప్యూ టేషన్లు రద్దుచేసి గ్రామీణ గిరిజన ప్రాంతాలకు కేటాయించాలని అటు విద్యార్థి సంఘాల నేతలూ ఇటు ఉపాధ్యాయ సంఘాల నాయకులూ ముక్తకంఠం వినిపిస్తున్నారు.

## సేల్ డీడ్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా చిట్టిమిల్ల విజయలక్ష్మి, భర్త శ్రీనివాస్, ఇంటి నెంబర్ 3-7-83/102/10, దత్తాత్రేయనగర్ కాలనీ, సదాశివపేట అను నాయొక్క సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 2196/01 (ఒరిజినల్) 10.09.2025 నాడు బైకుపై వెళ్తుండగా ఎక్కడో కిందపడిపోయినది. ఎవరికైనా తెలిసినచో 9704255704 నెంబర్‌ను సంప్రదించగలరు.

## సర్టిఫికెట్లు పోయినవి

నేను అనగా ఎల్ వెంకటస్వామి తండ్రి కృష్ణయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లికి చెందిన నా యొక్క పదో తరగతి సర్టిఫికెట్లు ఎస్సెస్సీ మెమో, బోనాఫైడ్, టీసీ, నాగర్‌కర్నూల్ నుంచి బిజినేపల్లికి 04.09.2025 నాడు బస్సులో వస్తుండగా ఎక్కడో పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా తెలిసినచో 9000 539123 నెంబర్‌ను సంప్రదించగలరు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025

# హైదరాబాద్‌లో కుండపోత

- హైదరాబాద్-విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ- పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు- కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ-వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

### భారీ వర్షంతో నీట మునిగిన మెదక్ పట్టణం

మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ఫ్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్దం చేస్తున్నారు.

# ప్రయివేట్ స్కూల్‌లో విద్యార్థి మృతి

- యాజమాన్యమే కారణమంటూ తల్లిదండ్రుల ఆందోళన



**హనుమకొండ, సెప్టెంబర్11 (జనంసాక్షి) :** హనుమకొండ నయీమ్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న పోలేపల్లి జయంతి వర్ధన్ (15) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అకస్మాత్తుగా విద్యార్థి ముక్కు, చెవి నుంచి రక్తం రావడంతో గుర్తించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే, విద్యార్థి మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. తమ కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో పాఠశాల ముందు పలువురు ఆందోళనకు దిగారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హనుమకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

**ములుగు, సెప్టెంబర్11 (జనంసాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.

# ఉగ్రలింక్‌తో ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

**నిజామాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం ఢిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని ఢిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గతమైంది. ఈక్రమంలో ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

# జూబ్లీహిల్స్ పోటీలో లేను

- దానం నాగేందర్ స్పష్టీకరణ



**హైదరాబాద్, సెప్టెంబర్11 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శ్‌నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ- చేయనున్నట్లు- వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# హైదర్‌గూడ ఇఫ్ గార్డెన్ స్వాధీనం




**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్‌ను హిమాయత్‌నగర్ ఎమ్మార్వో సీజ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నడుపుతున్నట్లు గతంలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీవల అది ప్రభుత్వానిదేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసు సెక్యూరిటీ నడుమ రెవెన్యూ అధికారులు ఫంక్షన్ హాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులతో మజ్లీస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

# కేటీఆర్‌కు అరుదైన గ్లోబల్ గౌరవం

- న్యూయార్క్‌లో 'గ్రీన్ లీడర్‌షిప్' అవార్డు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్)కు అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. సుస్థిర పాలన, పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికి గాను ప్రతిష్టాత్మకమైన 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఆయన ఎంపికయ్యారు. ఈ నెల చివరిలో అమెరికాలోని న్యూయార్క్‌లో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం సెప్టెంబర్ 24న న్యూయార్క్‌లో జరగనున్న 9వ ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్‌లో జరగనుంది. ఈ విషయాన్ని గ్రీన్ మెంటార్స్ సంస్థ అధికారికంగా కేటీఆర్‌కు తెలియజేసింది. "గ్రీన్ మెంటార్స్ తరపున, గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025 గ్రహీతగా మీ ఎంపికను ధృవీకరించడం మాకు ఒక విశేషం" అని వారు తమ లేఖలో పేర్కొన్నారు.

### హైదరాబాద్ హరిత నగరంగా..

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా కేటీఆర్ తెలంగాణలో అనేక అద్భుతమైన పర్యావరణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 977 పార్కులను అభివృద్ధి చేసి, 10 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పాటు, 108 లంగ్ స్పేస్‌లు, థీమ్ పార్కులు, రెయిన్ గార్డెన్స్, ల్యాండ్‌స్కేప్ గార్డెన్స్, వర్టికల్ గార్డెన్‌లను ఏర్పాటు చేశారు. సంస్థాగత తోటలు, కాలనీ, వీధి తోటలు, మీడియన్, అవెన్యూ తోటల పెంపకానికి పెద్ద ఎత్తున కృషి చేసి, తెలంగాణ పచ్చదనాన్ని గణనీయంగా పెంచారు. ఈ కార్యక్రమాలతో హైదరాబాద్ పర్యావరణ పాలనలో ఒక ప్రపంచ ఆదర్శంగా నిలిచింది.

### ప్రపంచస్థాయి గుర్తింపు

ఈ కృషి ఫలితంగా హైదరాబాద్‌కు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ గ్రీన్ సిటీస్ అవార్డు లభించింది. అంతేకాకుండా, ఆర్బర్ డే ఫౌండేషన్ మరియు ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చేత 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్'గా గుర్తింపు పొందిన ఏకైక భారతీయ నగరంగా నిలిచింది. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో పల్లె, పట్టణ ప్రాంతాలలో మొత్తం పచ్చదనం 24% నుంచి 33%కి పెరిగింది. ఈ విజయాలు తెలంగాణను పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉంచాయి. ఈ గౌరవంతో, కేటీఆర్ సుస్థిర, నివాసయోగ్యమైన నగరాలను సృష్టించడానికి కృషి చేసిన ప్రపంచ నాయకుల జాబితాలో చేరారు.


# ఆస్తికోసం కన్నతల్లిని కడతేర్చిన కూతురు

- జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఘటన

**జనగామ, సెప్టెంబర్11 (జనంసాక్షి) :** ఆస్తి కోసం కన్నతల్లిని కసాయి కూతురు చంపింది. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాకు చెందిన లక్ష్మి అనే మహిళకు సంగీత అనే కూతురు ఉంది. ఐదేళ్ల క్రితం వీరయ్య అనే యువకుడితో తన కూతురు పెళ్లి చేసింది. వివాహ సమయంలో కట్నం కింద లక్ష్మి తన ఎకరం భూమిలో 20 గుంటలు అమ్మి, ఆ డబ్బుతో 9 తులాల బంగారం చేయించి కూతురుకి కట్నం కింద అప్పజెప్పింది. అయితే మిగిలిన భూమి, డబ్బు కూడా తనకు ఇవ్వాలని సంగీత తన తల్లిని పలుమార్లు వేధించింది. భూమి ఇవ్వనని లక్ష్మి నిరాకరించడంతో సంగీత తన భర్తతో కలిసి తల్లిని చంపేందుకు ప్లాన్ వేసింది. లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో భర్తతో కలిసి ఆమె గొంతు నులిమి చంపింది. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేపాల్ ఆందోళనలతో ఖైదీల పరార్

- పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు



**ఖాట్మండ్, సెప్టెంబర్11 (జనంసాక్షి) :** నేపాల్‌లో జెన్-జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు- తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు- వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పూర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు- స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు- తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు- ఎస్ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు-కు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్-జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

# రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద లొంగిపోయిన మిథున్

**రాజమండ్రి, సెప్టెంబర్11 (జనంసాక్షి) :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి రాజ మండ్రి సెంట్రల్ జైల్లో సరెండర్ అయ్యారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆరు రోజుల మధ్యంతర బెయిల్ గడువు పూర్తి కావడంతో సెంటర్ జైల్లో సరెండర్ అయ్యారు మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్లోకి వెళ్లి సరెండర్ అయ్యారు. సంచల నంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. ఇప్పటికే 47 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్నారు. ఇక, ఏసీబీ ఇచ్చిన రిమాండ్ గడువు కూడా శుక్రవారంతో ముగియ నున్నది. ఈ నేపథ్యంలో రేపు విజయవాడలోని ఏసీబీ కోర్టులో మిథున్‌రెడ్డిని హాజరుపర్చనున్నారు. దీని కోసం ఉదయం ఏడు గంటలకు రాజ మండ్రి సెంట్రల్ జైలు నుండి ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ ఎస్కార్ట్ తో రోడ్డు మార్గం ద్వారా విజయ వాడకు తీసుకెళ్లను న్నారు పోలీసు లు.. కాగా, ఉప రాష్ట్రపతి ఎన్నిక ల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతు తెలిపింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. సెప్టెం బర్ 9న జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసుందుకు బెయిల్ ఇవ్వాలంటూ ఎంపీ మిథు న్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. ఏసీబీ కోర్టు ఐదు రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# ఖైదీల్లో మార్పు కోసమే జైళ్లశాఖ

- ఘనంగా ముగిసిన ఆల్ ఇండియా 7వ ప్రిజన్ డ్యూటీ మీట్ సమావేశాలు
- ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్
- రాష్ట్ర మంత్రి పొంగులేటితోపాటు పలువురు ఉన్నతాధికారుల హాజరు




**హైదరాబాద్ (జనంసాక్షి) :** వివిధ నేరాలు చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు తిరిగి సమాజంలోకి వెళ్లే సమయానికి వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే జైళ్ల శాఖ సాధించే అసలైన విజయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. జైలు పరిపాలన అనేది కేవలం భద్రతకే పరిమితం కాకుండా, సంస్కరణ, పునరావాసానికి కూడా సాధనమని చెప్పారు. ఈ దిశలో స్వచ్ఛత ,ఆరోగ్యం, విద్య, క్రీడలు లేదా కళలు వంటి పోటీలను నిర్వహిస్తూ జైళ్ల శాఖ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, న్యూ ఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ నిర్వహించిన ఆల్ ఇండియా 7వ ప్రిజన్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ , డైరెక్టర్ జనరల్ ఆలోక్ రంజన్, అదనపు డైరెక్టర్ జనరల్ రవి జోసెఫ్ లొక్, తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతోపాటు వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జైలు విభాగాల నుండి పలువురు అధికారులు హాజరయ్యారు.

## చెంగిచెర్ల పెద్ద క్రాంతి కాలనీలో
# 600 గజాల పార్కును కాపాడిన హైడ్రా




**హైదరాబాద్, సెప్టెంబరు 11 (జనంసాక్షి) :** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం చెంగిచర్ల గ్రామంలోని పెద్ద క్రాంతి కాలనీలో పార్కును హైడ్రా కాపాడింది. 600 గజాల మేర ఉన్న పార్కును బై నంబర్లు వేసి వేరేవాళ్లకు అమ్ముతున్నారంటూ హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు వచ్చింది. 66 ఎకరాల మేర 1968లో 1680 ప్లాట్లతో పెద్దక్రాంతి కాలనీ పేరిట లే ఔట్ వేశారు. ఇందులోని పార్కులను కూడా ప్లాట్లుగా అమ్మేస్తున్నారంటూ అక్కడి నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు విచారించిన హైడ్రా.. లే ఔట్ ప్రకారం 600 గజాల స్థలం పార్కుకోసం కేటాయించినదిగా నిర్ధారించింది. ఈ మేరకు గురువారం పార్కు హద్దులను నిర్ధారించి.. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. 600ల గజాల స్థలం రూ. 3 కోట్ల వరకూ ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370